తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
24 జూన్ 2026
పేజీలు : 8
Follow :

# మరమ్మత్తులా.. కూల్చివేతా?

## ఒకటా రెండా సమస్యల విలయతాండవం ఆ స్కూల్..

○కూలిపోయే వరకు చూస్తారా ఏంటి..అధ్వాన్న స్థితిలో ప్రభుత్వ పాఠశాల దుస్థితి..
○పెచ్చులూడి ప్రమాదకర స్థితిలో ఉన్న తరగతి గదులు..
○పి ఈ టి సార్ జీతం ఇక్కడ ఉద్యోగం ఇంకొక చోట..




మరమ్మత్తులు చేస్తారా లేదా డిస్మిటల్ చేస్తారా అనేది ఆర్ అండ్ బి వారికి నివేదిక ఇవ్వాల్సి ఉంది మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి..
గోడలు దృఢంగా ఉన్నాయి అని ఆర్ అండ్ బి ఏ ఈ కితాబు..

**గాంధారి జూన్ 23 జనంసాక్షి:**
వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ ఎక్కడ ఉంటే ఏం అన్నట్టు ఉంది ఆర్ అండ్ బి అధికారుల పనితీరు... అసలే కూలిపోయేందుకు దీనస్థితిలో ఉన్న పాఠశాల తరగతి గదులు గోడలు చాలా దృఢంగా ఉన్నాయి కేవలం పైన ప్లాస్టరింగ్ చేస్తే సరిపోతుందని కితాబు ఇవ్వడంతో అసలు ఏం చేయాలో తెలియని అయోమయ స్థితిలో విద్యాశాఖ అధికారులు ముక్కున వేలేసుకున్నారు. పాఠశాలలు ప్రారంభమై కొత్త విద్యా సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో కొన్ని జటిల సమస్యల వల్ల చేయాల్సిన పనులను కూడా చేయకుండా అలాగే ఉంచడంతో తరగతి గదులు నిర్వహించడం కష్టమవుతున్న అలా ఇలా నెట్టుకొస్తున్నారు. వివరాల్లోకి వెళితే గాంధారి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిస్థితి అద్వాన స్థితిలో నెలకొంది. ఇప్పటివరకు ఎంతోమంది విద్యార్థులను మంచి మంచి ఉద్యోగాల్లో కొలువైన ఈ స్కూల్ పరిస్థితి మాత్రం దీన స్థితిలో ఉంది. దాదాపు 2026 27 సంవత్సరానికి గాను ఇప్పటివరకు 500 నుంచి 600 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

**అధ్వాన్న స్థితిలో ప్రభుత్వ పాఠశాల దుస్థితి...పెచ్చులూడి ప్రమాదకర స్థితిలో ఉన్న తరగతి గదులు...**

కొన్ని తరగతులు గదులు అద్వాన స్థితిలో ఉండి నిరుపయోగంగా ఉన్నాయి అంతేకాకుండా అందులో తరగతి గదులు నిర్వహించడానికి కూడా వీలు లేకుండా ఉండడంతో ఒకవేళ వాటిని ఉపయోగిస్తే విద్యార్థులు కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పెచ్చులోడి కూలిపోయే దీనస్థితిలో ఉన్నందున తరగతి గదులు కాదు కదా కనీసం స్టోర్ రూమ్ కూడా ఉపయోగించలేని పరిస్థితిలో ఆ తరగతి గదులు ఉన్నాయి. ఆరవ తరగతి నుండి మొదలై పదవ తరగతి వరకు తరగతి గదులు సరిపోకపోవడంతో ఈ మధ్య కట్టిన నూతన భవనాల ప్లాస్టరింగ్ కూడా పూర్తి కాకపోవడంతో అలాగే ఉపయోగిస్తున్నారు.

**పి ఈ టి సార్ జీతం ఇక్కడ ఉద్యోగం ఇంకొక చోట..**

కేవలం పి ఈ టి సార్ లేకుండానే విద్యార్థులు తమ ప్రతిభతో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని క్రీడల్లో ప్రతిభ కనబరిచారు. అయితే ఇక్కడ పీటిగా విధులు నిర్వహిస్తూ డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయుని స్థానంలో ఇప్పటివరకు ఎవరు కూడా రావడానికి ముగ్గు చూపడం లేదు అంతేకాకుండా పి ఈ టి సార్

మిగతా 2లో



# వీధి వ్యాపారులకు అండగా పీఎం స్వనిధి

### మహిళల్లో చైతన్యం పెరిగింది

### స్వనిధి మహోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 23 జనంసాక్షి:**
వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి పథకం అండగా నిలుస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు.మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని న్యూ అంబేద్కర్ స్వనిధి మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు మధ్యతరగతి కుటుంబాలకు వ్యాపారం నిర్వహించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రుణాలను అందజేస్తుందన్నారు. ఇందులో భాగంగా మొదటిసారి 10 వేలు ఇస్తారని, వాయిదాలు క్రమంగా చెల్లిస్తే అంతకు మించి రుణాలను ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా వీధి వ్యాపారులకు అండగా నిలుస్తున్నారన్నారు. మహిళలు రుణాలు పొందడంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, నగరవాసుల్లో మరింత చైతన్య పెరిగింది అన్నారు. అనంతరం మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. డిజిటల్ పే చేసి పలు వస్తువులను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, బీజేపీ కార్పొరేటర్లు బట్టు రాఘవేందర్, మఠం పవన్, జ్యోతి మురళి, కల్పే అర్చనా చిరంజీవి, బంటు ప్రీతి ప్రవీణ్, సువర్ణ వేణుగోపాల్, మెప్మా డీఎంసీ మాధురి లత, ఏడీఎంసి నందన్ రెడ్డి, సీవో లు శోభారాణి, అర్చన, ఆయా బ్యాంక్ మేనేజర్లు, పాల్గొన్నారు.



# జొన్న రైతుల కష్టాలు..

**సదాశివనగర్, జూన్23 (జనంసాక్షి)**
మండలంలోని ఉత్తునూర్ సొసైటీ గోదాం వద్ద నిల్వ ఉంచిన జొన్నలు సోమవారం రాత్రి కురిసిన వర్షానికి తడిసి ముద్దయ్యాయి. ఎంతో కష్టపడి పండించిన పంటను విక్రయించేందుకు తీసుకొచ్చిన రైతులు గోదాం వద్ద సరైన రక్షణ చర్యలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీటిలో తడిసిన జొన్నల సంచులను రైతులు స్వయంగా నీళ్లలో నుంచి బయటకు తీసి సురక్షిత ప్రదేశాలకు తరలించే ప్రయత్నం చేశారు.జొన్న పంట సాగు కోసం రైతులు పెట్టిన పెట్టుబడులు, కూలీల ఖర్చులు, ఎరువులు, విత్తనాల వ్యయం పెరిగిన తరుణంలో పంటను విక్రయించే సమయంలో ఇలాంటి పరిస్థితి ఎదురవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “పండించుడు ఒక ఎత్తు.. అమ్ముడు మరో ఎత్తు” అన్నట్లుగా రైతుల పరిస్థితి మారిందని వారు వాపోతున్నారు.గోదాం వద్ద తగిన టార్పాలిన్లు, షెడ్లు, వర్షపు రక్షణ ఏర్పాట్లు లేకపోవడం వల్లే జొన్నలు తడిసిపోయాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ వర్షం మరింత గుండెపోటు మిగిల్చిందని ఆవేదన వ్యక్తమవుతోంది.

వర్షాలు పడుతున్న నేపథ్యంలో కొనుగోలు తొందరగా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల కష్టార్జిత పంటను రక్షించడంలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైందని అన్నదాతలు మండిపడుతున్నారు.



### రైతులకు కన్నీరు.. భారీగా పడిపోయిన

# వర్షపాతం..

**ముస్తాబాద్ జూన్ 23 (జనంసాక్షి)**
వర్షాకాలం వచ్చిందంటే రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తుంది. పొలాలు దున్ని? విత్తనాలు చల్లి పచ్చని పంటల కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తారు. కానీ ఈ ఏడాది వరుణదేవుడు కన్నెర్ర చేశాడు.
రుతుపవనాలు ముఖం చాటేశాయి. దేశవ్యాప్తంగా వర్షాల లేమితో అన్నదాతలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వర్షపాతం ఏకంగా 42 శాతం పడిపోవడం తో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఈ వర్షాభావ సంక్షోభం రైతులను తీవ్రంగా బాధిస్తోంది. ప్రత్యామ్నాయ స్వల్పకాలిక పంటల వైపు మల్లాల్సిన పరిస్థితులు దాపురించాయి.నైరుతి రుతుపవనాలు ఈ జూన్ నెల ప్రారంభంలో కాస్త ఆశలు రేకెత్తించినా. ఆ తర్వాత క్రమంగా బాగా బలహీనపడ్డాయి. ఫలితంగా దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం ఏకంగా 42 శాతం మేర పడిపోయింది. ముఖ్యంగా మధ్య భారతదేశంలో వర్షాధారిత ప్రాంతాల రైతులు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు.వర్షాలుసమృద్ధిగాకురవకపోవడంతో వరి, పత్తి, నూనెగింజలు, పప్పుధాన్యాల సాగు భారీగా ఆలస్యం అయ్యే ప్రమాదం కనిపిస్తోంది. మహారాష్ట్రలో అత్యధికంగా 82 శాతం వర్షపాతం లోటు నమోదు కాగా.. జార్ఖండ్ లో 69 శాతం. ఛత్తీస్‌గఢ్‌లో 67 శాతం లోటు ఉంది. మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లోనూ సగానికి పైగా వర్షాలుతగ్గాయి. త్వరలోవర్షాలు ఊపందుకోకపోతే ఈ ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.మరోవైపు వాన లు రాకపోవడంతో కరువు పరిస్థితులను ఎదుర్కొం టున్నరైతులుప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు. తక్కువ సమయంలో చేతికొచ్చే సోయాబీన్, మొక్కజొన్న లాంటి పంటలు వేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. మహారాష్ట్ర మరాఠ్వాడా ప్రాంతంలో కంది పంట వేసేందుకు

మిగతా3లో

# జిల్లాలో ధాన్యం కుంభకోణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులదే

# ప్రధాన పాత్ర

- ఫోటోలతో సహా ఆధారాలను చూపిన నాయకులు..
- మాజీ జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 23 (జనంసాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కుంభకోణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులదే ప్రధాన పాత్ర అని ఫోటోలతో సహా ఆధారాలను చూపిన మాజీ జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి.మంగళవారం వేములవాడలోని చల్మెడ నివాసంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,బిఆరెఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జరిగిన ధాన్యం కుంభకోణంలో ఇప్పటివరకు బయటపడింది రవ్వ అంతే అన్నారు. అధికారులు లోతైన విచారణ జరిపితే పెద్ద ఎత్తున అవినీతి గుట్టలు బయటపడతాయన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వగ్రామంలో ఆయన ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు స్వామి అలియాస్ గడ్డం నర్సారెడ్డి నకిలీ ట్రాక్ షీట్లతో రెండు లారీల ధాన్యం అమ్మినట్లు పోలీసులు నిర్ధారించారన్నారు.లోతైన విచారణ జరిపితే పెద్ద ఎత్తున ధాన్యంతో పాటు మక్కలు కూడా ఇదే తరహాలో నకిలీ పత్రాలు సృష్టించి అమ్మినట్లుగా ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఆదికి ముఖ్య అనుచరుడు కావడంతోనే రుద్రంగిలో ప్రత్యేక ధాన్యము,మక్కల కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారని,నియోజకవర్గ కేంద్రం వేములవాడలో కాకుండా రుద్రంగిలో మొక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడమే ఆయనకు సన్నిహితుడిగా ఉన్నాడని నిర్ధారణ అయిందన్నారు.ధాన్యం కుంభకోణం వెనక ఉన్న పాత్రధారులు సూత్రధారులు ఎవరని ఆమె ప్రశ్నించారు.మలకపేట శ్రీనివాస్,రుద్రంగి స్వామి అలియాస్ నర్సారెడ్డి కాంగ్రెస్ అనుచరులు అనడానికి వారితో దిగిన ఫోటోలు సాక్ష్యమన్నారు.దొంగలు దొరికాక ఇప్పుడు మా వాళ్లు కాదని తప్పించుకుంటూ, బీసీ బిడ్డ ఎదుగుతే చూడలేక ఆరోపణలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు.రైతులు ఆరుగాలం పండించిన పంటను కొనడానికి రాని చేతులు కోట్లాది రూపాయల కుంభకోణాలకు ముందుకు వచ్చాయన్నారు.మొత్తం అవినీతి వ్యవహారం కోట్లలో జరిగిందన్నారు.ఇప్పటికీ ధాన్యం గోదాముకు తరలించిన రైతులకు సంబంధించిన ట్రాక్ సీట్లు ఇప్పటికీ రాలేదన్నారు. జిల్లాలో రైతులు ఆందోళనలో ఉన్నారని, కష్టపడి పండించిన పంటను గద్దల్ల తన్నుకపోయినా వారిని కాపాడాలని చూస్తున్న పెద్దలు ఎవరని ఆమె ప్రశ్నించారు.మొత్తం అవినీతి వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు జరిపించి ప్రభుత్వ విప్ నిజాయితీని చాటుకోవాలన్నారు.

**స్కాములు కాంగ్రెస్ తోనే సాధ్యం..**

**బిఆర్ఎస్ నాయకులు..**

బినామీ పేర్లతో నకిలీ పత్రాలు సృష్టించి ధాన్యం అమ్మిన వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిందన్నారు. అసలు గోదాములోకి ధాన్యం రాకుండానే పక్క దారి పట్టించిన తీరు చూస్తేనే అర్థమవుతుందన్నారు. విచారణకు అడ్డుపడుతూ అక్రమార్కులను కాపాడేందుకు ప్రయత్నిస్తే రైతుల ఉసురు తలిగిపోతారని,బీసీ బిడ్డ ఎదుగుదలను చూసి ఎవ్వరు కూడా బాధపడతలేరని,బీసీ బిడ్డగా ఈ ప్రాంత ఎమ్మెల్యే గా ఉన్న ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి వస్తే స్వాగతిస్తమన్నారు. మంత్రి పదవి వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మేము కూడా భావిస్తమన్నారు.అవినీతి జరిగినప్పుడు నిష్పక్షపాతంగా జరగాల్సిన విచారణలకు సహకరిస్తే సరిపోతుందన్నారు. వచ్చిన మహోన్నతమైన పదవిని దాని ప్రజల సేవలకు నిజాయితీగా అందిస్తే ఎవరు కూడా ప్రశ్నించరన్నారు. గుమ్మడికాయల దొంగలు అంటే భుజాలు తడుము కున్నట్లుగా కాంగ్రెస్ తీరు ఉందన్నారు.పత్రికల్లో వచ్చిన కథనాలను సామాజిక మాధ్యమాలలో పెడితే బిఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్నారని,చందుర్తి మండలంలోని బండపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడని చూడకుండా రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకోవడానికి తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు.కార్యకర్తల జోలికి వస్తే ఊరుకోమని,బిఆర్ఎస్ పార్టీ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్,మా పార్టీ నాయకులపై కూడా ఇష్టానుసారంగా సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడుతున్న... తీరు పోలీసులకు కనిపించడం లేదా అని వారు ప్రశ్నించారు.

**కొలనూరు సింగిల్ విండో చైర్మన్..**

**రామ్మోహన్ రావు**

ధర్మారం కొలనూరు నుంచి పంపిన లారీ నెంబర్ (టిఎస్ 05 యు ఏ 5999)లో 815 బస్తాల ధాన్యం తరలించమని,ఇదే లారీలో మలకపేటకు దొంగతనంగా బస్తాలు వచ్చాయన్నారు.మా సింగిల్ విండో పరిధిలో తరలించిన మూడు లారీల ధాన్యానికి అధికారుల నుంచి ట్రక్ సీట్లు తిరిగి రాలేదన్నారు.

**రైతులు ఆందోళన చెందుతున్నారు..**

**సింగిల్ విండో చైర్మన్ కిషన్ రావు..**

రుద్రంగిలో డీసీఎంఎస్ కౌంటర్ గడ్డం స్వామి అలియాస్ నరసారెడ్డికి ఇప్పించింది ఆది శ్రీనివాస్ కాదా అని ప్రశ్నించారు. ఏడు సంవత్సరాలుగా మేము సేవలం దిస్తున్న అదనంగా ఆయన తన అనుచరుడికి ఇప్పించార న్నారు.రెండవ కౌంటర్ ఏర్పాటు చేయడం రైతులకు సేవ చేయడం అభినందనీయమే, కానీ ఈరోజు ధాన్యం కుంభ కోణం జరిగిన తీరు ఆది శ్రీనివాస్ అనుచరుడుగా తేలింద న్నారు. మక్కల కొనుగోలు కేంద్రం కూడా ఆయనకే ఇప్పించడమేనుక అసలు కథ ఏమిటన్నారు. నియోజకవర్గ కేంద్రంలో కాకుండా రుద్రంగిలో ఆది శ్రీనివాస్ అనుచరుడు స్వామికి ఇప్పించడం వెనక ఇందులో కూడా పెద్ద ఎత్తున కుంభకోణం జరిగినట్లు తెలుస్తోందన్నారు.ఈ సమావేశంలో ప్యాక్స్ చైర్మెన్లు జలగం కిషన్ రావు,రామ్మోహన్ రావు, తిప్పని శ్రీనివాస్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, సీనియర్ నాయకులు గడ్డం హన్మండ్లు, గోసుకుల రవి, డప్పుల అశోక్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, చంద్రయ్య గౌడ్, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు,గోలి మహేశ్,పలువురు నాయకులు పాల్గొన్నారు.

### జవహర్ బాల భవనాలకు అధిక నిధులు కేటాయించి

# పునరుజ్జీవింప చేయాలి ?

## బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్

**కరీంనగర్ టౌన్, జూన్ 23 ( జనం సాక్షి)** రాష్ట్రంలోని జవహర్ బాల భవనాలను బలోపేతం చేసి చిన్నారి విద్యార్థుల సృజనాత్మక వికాసానికి అవసరమైన నిధులను ప్రభుత్వం అధికంగా కేటాయించాలని బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ కోరారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 23 జవహర్ బాల భవన్ హైదరాబాద్ కేంద్రం ప్రారంభమైన రోజు అని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా చిన్నారులలో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలు, మేధో వికాసం, సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు జవహర్ బాల భవన్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. 1956లో అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆలోచనలతో జాతీయ స్థాయిలో ఈ సంస్థ ఏర్పాటైందని వివరించారు.నేషనల్ బాల్ భవన్ సంస్థ కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థగా పనిచేస్తోందన్నారు. ఐదు నుండి 16 సంవత్సరాల వయస్సు గల బాలబాలికల్లో సృజనాత్మక ఆలోచనలు పెంపొందించేందుకు చిత్రలేఖనం, సంగీతం, నాట్యం, వాయిద్య కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి అనేక రంగాల్లో శిక్షణ అందించడం దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా, రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో జవహర్ బాల భవనాలను ఏర్పాటు చేసి, సూపరింటెండెంట్‌తో పాటు నృత్య, సంగీత ఉపాధ్యాయులు, వాయిద్య కళల శిక్షకులను నియమించారని తెలిపారు. పాఠశాల సమయం ముగిసిన తర్వాత బాలలకు వివిధ కళల్లో శిక్షణ అందించేందుకు ఈ కేంద్రాలు పనిచేసేవని చెప్పారు. బాలల సమగ్ర వ్యక్తిత్వ వికాసం, మానసికాభివృద్ధికి ఇవి ఎంతో దోహదపడ్డాయని అన్నారు.అంతేకాకుండా ప్రతిభావంతులైన బాలలకు బాలశ్రీ, బాలరత్న, బాల సూర్య వంటి పురస్కారాలను కూడా ఈ సంస్థల ద్వారా అందించేవారని గుర్తు చేశారు. అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జాతీయ బాల భవన్ సంస్థకు తొలి చైర్‌పర్సన్‌గా వ్యవహరించడం ద్వారా ఈ సంస్థ ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చన్నారు.అయితే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జవహర్ బాల భవన్ వ్యవస్థ నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

భావి భారత పౌరులుగా పిల్లలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ సంస్థలను ప్రభుత్వం పునరుద్ధరించి నూతనోత్సాహంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైన నిధులు, సిబ్బంది, మౌలిక సదుపాయాలు కల్పించి బాలభవనాలను మళ్లీ బాలల ప్రతిభ వికాస కేంద్రాలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.బాలల సంక్షేమం, సృజనాత్మక అభివృద్ధి కోసం జవహర్ బాల భవనాల పునరుజ్జీవనం అత్యవసరమని, ఇందుకు సంబంధిత శాఖలు, అధికార యంత్రాంగాన్ని ప్రభుత్వం సమాయత్తం చేయాలని వలస సుభాష్ చంద్రబోస్ విజ్ఞప్తి చేశారు.

# మరమ్మత్తులా.. కూల్చివేతా?







ఇప్పటివరకు కూడా జీతం ఇక్కడ తీసుకుంటూ విధులు వేరొక చోట నిర్వహిస్తూ ఉండడంతో అసలు ఎక్కడికి వేరే పీఈటి వచ్చే దాఖలాలు అస్సలు కనిపించడం లేదు. ఒక్క పిటి లేకపోవడంతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యం పూర్తిగా క్షీణించి వారికి లో ఉన్న ప్రతిభను అనగదొక్కడమే అవుతుంది అనేది వాస్తవం. మేజర్ గ్రామపంచాయతీ గా పేరు పొందిన గాంధారికి అధిక సంఖ్యలోని హై స్కూల్ కు విద్యార్థులు వస్తున్నారు. ప్రధాన రహదారి అయిన కామారెడ్డి బాన్సువాడ రోడ్డుకు పక్కనే ఉండడంతో క్రమశిక్షణ తో ఉండి ఓ భయం భక్తి భావనతో ఉంటారనేది జగమెరిగిన సత్యం అలాంటి పి ఈ టి లేకపోవడంతో విద్యార్థులు క్రమశిక్షణ తప్పి రోడ్డుపైకి అటు ఇటు వెళ్తే ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరనేది ప్రశ్నార్థకంగా మారింది. అధికారులు స్పందించి ఇకనైనా ఇంత పెద్ద పాఠశాలకు పిటి ని నియమించాల్సిందిగా విద్యార్థులు తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.మరమ్మత్తులు చేస్తారా లేదా డిస్మిటల్ చేస్తారా అనేది ఆర్ అండ్ బి వారికి నివేదిక ఇవ్వాల్సి ఉంది మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి..ఇదే విషయమై గత సంవత్సరం ఆర్ అండ్ బి ఏ ఈ అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్లాగా గొడలు చాలా దృఢంగా ఉన్నాయి కేవలం ప్లాస్టరింగ్ మరమ్మత్తులు చేస్తే సరిపోతుందని అన్నారని మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి తెలిపారు. అయితే పూర్తిగా డిస్మిట్టల్ చేస్తారా లేదా ప్లాస్టరింగ్ మాత్రమే చేస్తారా అనేది వారు తీసుకునే నిర్ణయం మీద ఆధారపడి ఉంటుందని ఎంఈఓ వెల్లడించారు.

**గోడలు దృఢంగా ఉన్నాయి అని ఆర్ అండ్ బి ఏ ఈ కితాబు..**

గత సంవత్సరం ఆర్ అండ్ బి అధికారులు ఏఈ లు తరగతి గదులు పూర్తిగా వాడకపోవడం తో వచ్చి వీటికి మరమ్మత్తులు చేస్తే సరిపోతుంది గోడలు చాలా దృఢంగా ఉన్నాయి అని కితాబు ఇవ్వడమే కాకుండా పైన ప్లాస్టరింగ్ చేస్తే సరిపోతుంది అని వివరణ ఇచ్చారని ఎంఈఓ తెలిపారు. కేవలం ఓవైపు చెట్లు తరగతిగది లోపలి నుండి బయటకు వేర్లతో సహా కనిపిస్తున్న అంతే కాకుండా ఇదివరకే పెచ్చులూడు తున్న తరుణంలో విద్యార్థులపై హెచ్చులు పడకుండా పిఓపితో కప్పిపుచ్చే ప్రయత్నం చేసిన వృధా అయ్యింది. ఇంత అధ్వాన స్థితిలో ఉన్నా కూడా కేవలం మరమ్మత్తు లు చేసి సరిపోతుందంటే ఎలాగ సార్ అంటూ తల్లిదండ్రులు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## గుండంపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ



మల్లాపూర్ జూన్ 23 (జనంసాక్షి) మండలంలోని గుండంపల్లి గ్రామం లోని ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం రోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య మరియు ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.అదేవిధంగా పాఠశాల అభివృద్ధి కోసం ప్రహరీ గోడ నిర్మాణం మరియు స్కూల్ టాయిలెట్స్ (1 ఒ 2) నిర్మాణానికి రూ.9 లక్షలు మంజూరు చేసిన వెలమ కార్పొరేషన్ చైర్మన్ మరియు కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యువత లక్ష్యసాధనకు కృషి చేయాలి



కామారెడ్డి ప్రతినిధి 23 (జనంసాక్షి) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిక్ లీగల్ అదారిటీ మరియు వరల్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం,ఈ కార్యక్రమంలో వరల్డ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది రాణి గారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రంక్ అవేర్నెస్ భాగంగా మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ జీవితం, సమాజం పై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప పరిమాణాలను అవగాహన కల్పించి, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అనుమాన స్పంద మాదకద్రవ్యాల కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయకుమారి, లెక్చరర్స్ సంతోష్ రెడ్డి, ప్రసాద్, ప్రమీల, పద్మ హాజరయ్యారు.



## సిరికొండ పశువైద్య కేంద్రంలో సిబ్బంది కొరతపై రైతుల ఆందోళన

సిరికొండ జూన్ 23 (జనంసాక్షి): సిరికొండ మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రంలో తగిన సిబ్బంది లేకపోవడంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు భూషణ్ రెడ్డి తెలిపారు. 27 గ్రామాలకు ఒకే సిబ్బంది ఉండగా, చీమనుపల్లి కేంద్రంలో 5 గ్రామాలకు ఇద్దరు సిబ్బంది సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. మండల రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత వెటర్నరీ డాక్టర్‌ను నియమించాలని, సిబ్బంది సంఖ్యను పెంచాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు. పశువులకు సకాలంలో వైద్య సేవలు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రైతులకు కన్నీరు.. భారీగా పడిపోయిన వర్షపాతం..

అన్నదాతలు వానల కోసం ఆకాశం వంక చూస్తున్నారు. మరో రెండు వారాలు చూసి అప్పటికీ వానలు పడకపోతే సోయాబీన్ సాగు చేసేందుకు రెడీ అవుతున్నారు. సాధారణంగా జూన్ మూడో వారం నాటికి మహారాష్ట్రలో రుతుపవనాలు చురుగ్గా మారతాయి. కానీ ఈసారి పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. బీఎల్ నినో ప్రభావంతో ఒకవైపు వర్షాభావ పరిస్థితులు నెలకొంటే. కొన్ని రాష్ట్రాల్లో ఆశ్చర్యకరంగాఅంచనాలకు మించి వానలు పడుతున్నాయి. రాజస్థాన్ లో 41 శాతం, ఆంధ్రప్రదేశ్ లో 3 శాతం సాధారణం కంటే అదనంగా వర్షాలు కురిశాయి. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో కాలువలు, భూగర్భ జలాల ఆధారంగా వరినాట్లు మొదలయ్యాయి. రానున్న రోజుల్లో పరిస్థితులు మారతాయని వాతావరణ శాఖ చెబుతోంది. జూన్ 23 నాటికి తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, జార్ఖండ్ సహా పలు రాష్ట్రాల్లో రుతుపవనాలు విస్తరించేందుకు అనుకూల వాతావరణం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర వ్యవసాయ శాఖ కూడా అప్రమత్తమైంది. తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న 197 జిల్లాలను గుర్తించి.. అక్కడి రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక కంటింజెన్సీ ప్లాన్ సిద్ధం చేస్తోంది.

## కొక్కొండ గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పైన అవగాహన కార్యక్రమం



జనం సాక్షి ఎల్లారెడ్డి జూన్ 23: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం కొక్కొండ గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ జీపీఓ రాములు అధికారి పాల్గొని ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, పేర్లు తొలగింపు, చిరునామా మార్పులు తదితర అంశాలపై ప్రజలకు వివరించారు.అధికారి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదైన ఓటర్లు తమ వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా జాబితాలో పేరు ఉండేలా చూసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అవగాహన కరపత్రాలు పంపిణీ చేసి, ఓటరు నమోదు మరియు సవరణలపై సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడు తరాలుగా సాగు చేసుకుంటున్న బీసీల భూమి కి వెంటనే పట్టాలు ఇవ్వాలి

○ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

○సంయుక్త జిల్లా రైతు కమిటీ అధ్యక్షుడు సారా సురేష్

కమ్మర్పల్లి జూన్ 23(జనంసాక్షి) మండలంలోని హాసకొత్తూరు, చౌటుపల్లి,బషీరాబాద్,అమీర్ నగర్, నర్సాపూర్, కొత్తపల్లి గ్రామాలలో మూడు తరాలుగా సాగు చేసుకుంటున్న బీసీల భూమి కి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని నిజామాబాదు రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా రైతు కమిటీ అధ్యక్షుడు సారా సురేష్ డిమాండ్ చేశారు.మంగళవారం రోజున మండల కేంద్రంలోని తాహశీల్దార్ యం. సురేష్ కు అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో కబ్జాలో ఉన్నవారికి పట్టాలు మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సారా సురేష్ మాట్లాడుతూ తరతరాలుగా భూమిని సాగు చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్న బీసీలకు ప్రభుత్వం వెంటనే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారుఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే వరకు ప్రజల పక్షాన అఖిల భారత ఐక్య రైతు సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలయ్య, ముత్యం, శ్రీనివాస్, లిబియా నాయక్, గౌరీ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత

### నిషాముక్త్ భారత్ నిర్మాణం కోసం కృషి చేద్దాం :డా విఆర్ఆర్ వరప్రసాద్




సదాశివనగర్ జూన్23 (జనంసాక్షి) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి.ఎల్.ఎస్.ఏ) మరియు ఇన్స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి) స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సదాశివనగర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల పాఠశాలలో మాదక ద్రవ్యాల వినియోగం, నిర్మూలన, అక్రమ రవాణా నియంత్రణ మరియు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి వి ఆర్ ఆర్ వరప్రసాద్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వ్యసనం వ్యక్తుల జీవితాలనే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదకరమైన సామాజిక సమస్య అని అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి సమాజమంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా దేశ భద్రత, యువత భవిష్యత్తు మరియు సామాజిక శాంతికి తీవ్రమైన ముప్పుగా మారుతోందన్నారు. అక్రమ రవాణాదారులు ముఖ్యంగా యువత, విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మాదక ద్రవ్యాల వలలోకి లాగేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఐ ఎస్ ఆర్ ఆర్ అధ్యక్షులు సోలంకి రవళి మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమని, ఒత్తిడి, ఆందోళన, భయం వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా కుటుంబ సభ్యులతో పంచుకోవడం, అవసరమైతే నిపుణుల సలహా తీసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతను కాపాడుకోవచ్చని సూచించారు.తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన, స్నేహితుల వలయం, భావోద్వేగ పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, వారి సమస్యలను అర్థం చేసుకుని సానుకూల మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. యువత మాదక ద్రవ్యాల ప్రభావానికి లోను కాకుండా తమ సమయాన్ని విద్య, క్రీడలు, వ్యక్తిత్వ వికాసం మరియు సమాజ సేవా కార్యక్రమాల వైపు మళ్లించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన కఠిన చట్టాలు మరియు శిక్షల గురించి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే "మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటాం, ఇతరులను కూడా దూరంగా ఉండేలా చైతన్యం కల్పిస్తాం" అనే ప్రతిజ్ఞ చేయించారు."డ్రగ్–ఫ్రీ యూత్ ? డ్రగ్–ఫ్రీ నేషన్" లక్ష్య సాధనలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి, డి.ఎల్.ఎస్.ఏ సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, ఐ.ఎస్.ఆర్.డి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి అమృత రాజేందర్, నషా ముక్త్ భారత్ వినాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో క్వార్టర్ల తొలగింపుపై ఏఐటీయూసీ ఆగ్రహం

- అభివృద్ధి పేరుతో కార్మికుల క్వార్టర్లు ముట్టుకుంటే ఊరుకునేది లేదు..
- ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్..

గోదావరిఖని, జనంసాక్షి: అభివృద్ధి పేరుతో సింగరేణి క్వార్టర్లు తొలగిస్తే సహించేది లేదని ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ హెచ్చరించారు. గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరిఖనిలోని వంకబెండు నుండి చౌరస్తా వరకు ఉన్న క్వార్టర్‌లకు ఆనుకొని కార్మికులు సొంత ఖర్చుతో కట్టుకున్న షెడ్లు తొలగించాలని ఆర్జీ-1 యాజమాన్యం నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు.స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చించకుండా యాజమాన్యం ఏకపక్ష నిర్ణయం తీసుకుందని ఆయన ఆరోపించారు.అభివృద్ధికి గతంలో క్వార్టర్ల తొలగింపుకు సహకరించామని, ఇక సహకరించేది లేదని,కార్మికుల క్వార్టర్‌ల ప్రక్కన ఉన్న షెడ్లు ముట్టుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని




ఆయన యాజమాన్యాన్ని హెచ్చరించారు. సింగరేణిలో కొత్త గనులు రాక కార్మికుల సంఖ్య లక్ష నుండి 35 వేలకు పడిపోయిందని, కార్మికులు లేకుండా ఎవరి కోసం అభివృద్ధి అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని ప్రశ్నించారు. గోదావరిఖని వంకబెండు నుండి చౌరస్తా వరకు ఉన్న క్వార్టర్ల తొలగింపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో బాధిత కార్మిక కుటుంబాలతో కలిసి ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. బాధితులకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.కాగా సమావేశానికి ముందు బాధితులు ఇచ్చిన వినతి పత్రాన్ని ఆయన నాయకులతో కలిసి తీసుకున్నారు.ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు సదానందం, ఎస్.వెంకట్‌రెడ్డి, బాధిత కార్మికులు పాల్గొన్నారు.



## రామగుండం నగరాభివృద్ధికి సహకరించాలి.. నగర మేయర్ మహంకాళి స్వామి..

గోదావరిఖని, జనంసాక్షి: రామగుండం నగరాభివృద్ధికి సహకరించాలని పురపాలక పరిపాలనా శాఖ సెక్రెటరీ టి.కె. శ్రీదేవిని మేయర్ మహంకాళి స్వామి కోరారు.నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఒక హోటల్ లో మునిసిపల్ ఛైర్మన్, మేయర్‌లకు మంగళవారం నిర్వహించిన ఓరియెంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆమెను మేయర్ కలిశారు.ఈ సందర్భంగా రామగుండం నగరంలో జరుగుతున్న అభివృద్ధిని ఆమెకు వివరించినట్లు తెలిపారు.ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బయో మైనింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి సహకరించాలని అలాగే పనికి రావనుకున్న వాటి నుంచి కూడా అద్భుతాలు సృష్టించే వస్తువుల తయారీ వేస్ట్ టు వండర్ యూనిట్లు స్వశక్తి మహిళల ద్వారా స్థాపించడానికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందించాలని కోరినట్లు తెలిపారు.మెరుగైన సేవలు అందించ డానికి జనాభాకు తగినట్లుగా పారిశుద్ధ్య సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమించాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించారని మేయర్ తెలిపారు.

# అటవీ-రెవెన్యూ భూ వివాదాల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలి

- అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన అటవీ భూముల ప్రతిపాదనలు జూన్ 30లోగా సమర్పించాలి
- భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించాలి:కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,జూన్ 23(జనంసాక్షి) : జిల్లాలో అటవీ, రెవెన్యూ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన (జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ) సమావేశంలో డీసీపీ రామ్ రెడ్డి, అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లోని ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక రవాణా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే జరగాలని సూచించారు.ఇసుక తవ్వకాల అనుమతులకు సంబంధించి రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించాలని ఆదేశించారు.రెవెన్యూ, అటవీ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి సంయుక్త తనిఖీలు చేపట్టి పూర్తి స్థాయి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల కోసం అవసరమైన అటవీ భూములకు సంబంధించిన ప్రతిపాదనలను ఈ నెల 30వ తేదీలోగా సమర్పించాలని సూచించారు.గెజిట్‌లో నమోదైన కొన్ని పోడు భూముల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో బి. గంగయ్య, ఇన్‌చార్జి డీఎఫ్‌వో నవీన్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## క్షణకాలపు మత్తు జీవితాంతం కన్నీళ్లను మిగుల్చుతుంది

పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి,జూన్ 23(జనంసాక్షి) : డ్రగ్స్ అనేవి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాదు, వారి నమ్ముకున్న కుటుంబాన్ని, సమాజాన్ని కూడా నాశనం చేస్తాయని, క్షణకాలం మత్తు జీవితాలను నాశనం చేస్తుందని పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నశా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సరదాగా మొదలై అలవాటుగా మారి వ్యాసనాలు జీవితాలను కుటుంబాలను చిన్నా భిన్నం చేస్తాయన్నారు. ఉద్యోగ రీత్యా ఎన్ని పనులున్నా పిల్లలను కనిపెట్టుకొని కాపాడుకోవాలని సిబ్బందికి సూచించారు ఈ సందర్భంగా "డ్రగ్స్‌కు నో చెప్దాం - జీవితానికి ఎస్ చెబుదాం అంటూ కార్యాలయ సిబ్బంది తో డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, అకౌంటెంట్ నాగవేణి, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు నశా ముక్త్ భారత్ కో ఆర్డినేటర్ శ్యామల, ప్రకృతి ఎన్ జి ఓ, డి అడిక్షన్ సెంటర్ సిబ్బంది మౌనిక, హరిత పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ పై అవగాహన సదస్సు




సుల్తానాబాద్,జూన్ 23(జనంసాక్షి) : ఈనెల 25 నుండి ప్రారంభం కానున్న ఎస్ ఐ ఆర్ పై మంగళవారం స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్లో తాసిల్దార్ ఎండి బషీరుద్దీన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిఎల్ఏ, బి ఎల్ ఓ లు గ్రామ కార్యదర్శులు మున్సిపల్ ఆర్పీలు అంగన్వాడి లు హాజరుకాగా, సమావేశానికి హాజరైన మాస్టర్ ట్రైనర్లతో పాటు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, నాయబ్ తహసిల్దార్,శంకర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈనెల 25 నుండి ప్రారంభం కానున్న ఎస్ ఐ ఆర్ పై ఇప్పటికే పలువురికి శిక్షణను ఇచ్చామని, ముందుగా ఓటర్లకు సంబంధించిన వార్డును లోకేషన్ ఎన్నిక చేసుకొని ఒకరోజు ముందస్తు సమాచారం ఇచ్చి ఇంటింటికి వెళ్లాలని సూచించారు. 2002 కి ముందు 2002 సంవత్సరంకు ముందు జన్మించిన వారి వివరాలను 12 రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేసి అందులో ఒకటి జత చేయవలసి ఉంటుందన్నారు. ఒండు ఓట్లు ఉన్న వారి ని గుర్తించి వారి అభిప్రాయాల మేరకు ఒక ఓటును మాత్రమే వారు కోరుకున్న చోట ఓటుహక్కును నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్. ఐ ఆర్ మాస్టర్ ట్రైనర్లు రాకేష్, అనిల్ తో పాటు మండల పంచాయితీ అధికారి మౌనిక, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, బి ఎల్ ఎ, బి ఎల్ ఓ, మున్సిపల్ ఆర్పీలు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

కామారెడ్డి ప్రతినిధి 23(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని 38, 39, 40వ వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ మరమ్మతు మరియు పునరుద్ధరణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికు లతో మాట్లాడి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డ్రైనేజీ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, నాణ్యతతో కూడిన పనులు నిర్వహించాలని ఆదేశించారు.పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మున్సిపాలిటీ లక్ష్యమని, వార్డుల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ప్రజలు కూడా మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమా లకు సహకరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ పర్వతాలు, స్థానిక కౌన్సిలర్స్ భాస్కర్



గౌడ్,మొటూరి శ్రీకాంత్, -ఆప్షన్స్ గౌనె శ్రీనివాస్ ,ముబాషీర్, వేణు ప్రసాద్,ఇలీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్,నంది వేణు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మండల కేంద్రంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్)కార్యక్రమం

**సుల్తానాబాద్,జూన్ 23(జనంసాక్షి) :** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు,గొప్ప జాతీయవాది,దేశ సమైక్యత కోసం తన ప్రాణాలను అర్పించిన డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, దేశంలో “ఏక్ దేశ్ -- ఏక్ నిషాన్ - ఏక్ విధాన్” సిద్ధాంతం కోసం పోరాడిన మహానీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370 రద్దుకు ఆయన చేసిన త్యాగం, పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం ఆయన చేసిన సేవలు ప్రతి భారతీయుడికి ఆదర్శమని, యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలు సాకారమవుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కోట నాగేశ్వర్, మెండే శంకరయ్య, మల్క భాగ్యలక్ష్మి, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, భూషణవేణి మనోహర్, బండారి లత, పెరక రమేష్ పటేల్, ఎనగందుల ఎల్లయ్య, దాసరి చందు పటేల్, సట్టు నరేష్, సలిగంటి కొమురయ్య, చట్టవేణి సదయ్య, శేఖర్ మాస్టర్, ఏ రుకొండ పర్శరాములు, దశరథమ్ తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ముందడుగు : ఆది శ్రీనివాస్

○అంజన్న సేవలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

○ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయింపు

**మల్యాల జూన్ 23 (జనంసాక్షి)** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామిని మంగళవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు.ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం అధికారులు అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.ఆలయ ఈవో అంజనా రెడ్డి శేష వస్త్రంతో సత్కరించారు.అనంతరం ప్రభుత్వ విప్ శ్రీనివాస్ భేతాళుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణతో పాటు దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు కేటాయించిందని త్వరలోనే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని చెప్పారు.దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్థానిక ఎమ్మెల్యేల సూచనల మేరకు ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారని,ఆధ్యాత్మిక గురువుల సలహాలు, సూచనలతో ఆలయాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు.





## వాహనాల వేలం పాట నేడు -

### ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మంగమ్మ..

**గోదావరిఖని, జనంసాక్షి:** పెద్దపల్లి జిల్లా మద్య నిషేధ, అబ్కారీ అధికారి ఆదేశాల మేరకు రామగుండం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు ఈ నెల 24న ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మంగమ్మ తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనేవారు 24న ఉదయం 9 గంటలకు రామగుండం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించి 50శాతం ఈఎండీ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మంగమ్మ ప్రకటనలో తెలిపారు.

## ఏబీవీపీపాఠశాలల బంద్ విజయవంతం

**సుల్తానాబాద్,జూన్ 23(జనంసాక్షి) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ లో భాగంగా సుల్తానాబాద్ లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నడుస్తున్న ప్రభుత్వం కొలువుదీరిన కొత్తలోనే ప్రజాప్రభుత్వం యొక్క ప్రథమ ప్రాధాన్యం విద్యా అని ప్రకటించిన విషయం మరిచిపో వాళ్ళను కొనసాగిస్తున్నారని అన్నారు.ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుంటే,ప్రైవేట్ విద్యాసంస్థల్లో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి.రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థుల సంఖ్య ను సాకుగా చూపి 23000 ప్రభుత్వ పాఠశాలలను మూసేస్తామని ప్రకటించడం అనేక అనుమానాలకు భావిస్తుందన్నారు అలాగే ప్రభుత్వ పాఠశాలలో బస్సులు కల్పించి విద్యార్థులకు ఉన్న పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ అజయ్ హాస్టల్స్ కన్వీనర్ రసూరి ప్రవీణ్ నాయకులు రాజేందర్,దేవాన్ష్,రాజు,వినయ్,సాయి,తదితరులు పాల్గొన్నారు.




## మత్తు రహిత తెలంగాణ సమాజాన్ని నిర్మాణం చేద్దాం

- హానికరమైన విషయాలకు ధైర్యంగా “నో” చెప్పాలి
- విద్యార్థిని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**సుల్తానాబాద్,జూన్ 23(జనంసాక్షి) :** తెలంగాణ మత్తు రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, అప్పుడే విద్యార్థిని విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను అధిగమిస్తారని రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ జూ అన్నారు. మంగళవారం మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గర్రెపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకు పెద్ద ముప్పుగా మారుతోందనీ ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థి దశలోనే చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్యపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబాల పై, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని స్పష్టం చేశారు.ముఖ్యంగా గంజాయి వంటి చెడు వ్యసనాలకు యువత అలవాటు పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన విద్యను అభ్యసిస్తూ, తల్లిదండ్రులు, గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. గంజాయి, సిగరెట్ వంటి ప్రమాదకరమైన వ్యసనాలకు ఎట్టి పరిస్థితుల్లో లోను కావద్దని, 100 సంవత్సరాల విలువైన జీవితం మధ్యలోనే అంతం అవుతుందని సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మంచి ఆలోచనలు అవసరమని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలను ప్రోత్సహించే వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువత ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా హానికరమైన విషయాలకు ధైర్యంగా “నో” చెప్పే అలవాటు పెంపొందించుకోవాలన్నారు. మాదకద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండటమే వాటి నిర్మూలనకు మొదటి అడుగని తెలిపారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని, రాష్ట్ర,దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన పరిణామాలు, వాటి నుంచి బయటపడే మార్గాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేటి ప్రభుత్వం మత్తు పదార్థాల నియంత్రణ కోసం ప్రత్యేక వింగును ఏర్పాటుచేసి రాష్ట్రంలో మత్తు పదార్థాలు అమ్మడం కొనడం త్రాగడం వంటి వాటిపై నిఘా పెంచి, శాశ్వత నివారణ చర్యలు చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య మాట్లాడుతూ, విద్యార్థులు మంచి స్నేహితులను ఎంచుకోవడంతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.పాఠశాల యాజమాన్యం, పోలీసు అధికారులు కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు.విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, సమాజంలో అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ నిర్వహించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, సీఐలు రంజిత్ రావు, రాజ్‌కుమార్, ఎస్ఐలు చంద్రకుమార్, మధుకర్, మల్లేష్, పోలీసు సిబ్బంది,ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముందుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూకు, విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు.అనంతరం మత్తు నివారణ నియంత్రణ పోస్టర్లను ఆవిష్కరించారు.






# ఏడు రకాల సన్న విత్తనాల సాగుతోనే బోనస్



- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- యూరియా బుకింగ్ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలి
- ధర్మారం రైతు వేదికలో విత్తన మేళా ప్రారంభించిన మంత్రి, జిల్లా కలెక్టర్

**ధర్మారం,జూన్ 23(జనంసాక్షి) :**
ఏడు రకాల సన్న విత్తనాల సాగు చేసిన రైతులకు మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ వర్తిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.మంగళవారం ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులను వరి సాగుతో పాటు ప్రత్యామ్నాయ పంటలు, సన్న రకాల వరి సాగు వైపు మళ్లించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు.రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. యాప్‌లో ఏవైనా సమస్యలు తలెత్తితే స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు సహకరిస్తారని చెప్పారు.ప్రభుత్వం ఎంపిక చేసిన బీపీటీ-5204 (సాంబా మసూరి), ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం-1638 (కూనారం సన్నాలు), డబ్ల్యూజీఎల్-44 (సిద్ధి), జేఎన్ఎం-7715 / కేఎస్ఎం-7715 అనే ఏడు రకాల వరి వంగడాల సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందజేస్తామని తెలిపారు.జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. యూరియాను సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రభుత్వం యాప్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. రూ.4 వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు.ధర్మారం మండలంలో 45 వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రెండు రోజుల్లోనే చెల్లింపులు జమ చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల విత్తనాల అవసరమైన నిల్వలను అన్ని దుకాణాల్లో అందుబాటులో ఉంచినట్లు మంత్రి తెలిపారు. రైతులంతా ఈ ఏడు రకాల వంగడాలనే సాగు చేసి బోనస్ పొందాలని కోరారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గత 45 రోజుల వ్యవధిలో ధర్మారం మండలంలోనే 45 వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరిగిందని, గత ఐదేళ్లలో ఇదే అత్యధిక కొనుగోలు అని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం రూ.1,100 కోట్ల విలువైన వరి కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు పూర్తి చేసినట్లు వెల్లడించారు.యూరియా నిల్వలపై అపోహలు అవసరం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఖరీఫ్-2026కు జిల్లాకు మొత్తం 26 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని, ప్రస్తుతం 21 వేల మెట్రిక్ టన్నుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, మరో 15 రోజుల్లో అదనంగా 5 వేల మెట్రిక్ టన్నులు చేరనున్నాయని తెలిపారు.జూన్ 20 నుంచి యూరియా బుకింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఎక్కడా ఎలాంటి సమస్యలు ఎదురుకాలేదని చెప్పారు. యాప్ ద్వారా బుకింగ్ చేయడం వల్ల యూరియా నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించవచ్చని, రైతులు క్యూలలో నిలబడాల్సిన అవసరం ఉండదని వివరించారు.యాప్ ద్వారానే యూరియా పంపిణీ చేయాలని డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇతర మార్గాల్లో యూరియా కొనుగోలు చేయవద్దని రైతులకు సూచించారు.గత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు రూ.130 కోట్ల బోనస్ అందించామని, ఈసారి కూడా ప్రభుత్వం ఎంపిక చేసిన ఏడు రకాల వంగడాల సాగు చేసిన రైతులకే బోనస్ వర్తిస్తుందని తెలిపారు.జిల్లాలో యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, అవసరానికి మించి కొనుగోళ్లు చేసి ఆందోళన చెందవద్దని సూచించారు. యూరియా బుకింగ్‌లో ఏవైనా సమస్యలు ఎదురైతే వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తి సహకారం అందిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఏసిపి జి. కృష్ణ, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించిన బోధన్ ఆర్డీవో



**బోధన్, జూన్ 23 ( జనంసాక్షి ) :**
ఎస్ఐఆర్ 2026లో భాగంగా బోధన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎలక్షన్ సెల్ వద్ద ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం హెల్ప్ డెస్క్ ను బోధన్ ఆర్డీవో విజయ కుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోధన్ ఆర్డీవో విజయ కుమారి మాట్లాడుతూ, హెల్ప్ డెస్క్ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో ప్రజలకు తలెత్తుతున్న సందేహాలు, సమస్యలను పరిష్కరించటంలో హెల్ప్ డెస్క్ కీలకంగా మారుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ తహసీల్దార్ పి. విఠల్, సీనియర్ అసిస్టెంట్ సుశీల, ఆపరేటర్ ముస్తఫా తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఏడు రకాల సన్న విత్తనాలపై దృష్టి సారించాలి

- కాట్నపల్లి రైతు వేదికలో విత్తన మేళా ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు
- రైతులు నాణ్యమైన విత్తనాలతో పాటు శాస్త్రీయ సూచనలు పాటించాలి: ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు



**సుల్తానాబాద్,జూన్ 23(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మండలం లోని కాట్నపల్లి రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళాను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఏడు రకాల వరి సన్న రకాల విత్తనాలు జూన్ 23 నుంచి 30 వరకు అన్ని రైతు వేదికల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు ధృవీకరించిన, నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి సాగు చేయాలని సూచించారు. శాస్త్రవేత్తలు, వాతావరణ నిపుణుల హెచ్చరికల ప్రకారం తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, తగినంత వర్షపాతం నమోదైన తర్వాతే విత్తనాలు విత్తాలని రైతులకు సూచించారు.ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల సన్న రకాల వరి సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ఎరువుల కొరతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పంటల దిగుబడి పెంపు, ఖర్చుల తగ్గింపుకు నానో ఎరువులను విస్తృతంగా వినియోగించాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు విత్తనాల ఎంపిక, ఎరువుల వినియోగం, పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కట్నపల్లి సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్, వివిధ గ్రామాల సర్పంచులు, మండలవ్యవసాయ అధికారి పైడితల్లి, మండల ఏఈవోలు రాజు, పద్మ, అనుష, రవితేజ, ఆనంద్‌రావు, విత్తన లైసెన్స్ కలిగిన డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విత్తనాలు,సాగు పద్ధతులపై వివరాలు తెలుసుకున్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఎల్పీజీ వినియోగదారులు జూన్ 30లోగా ఈ-కేవైసీ పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి**

**- ఎల్పీజీ ఈ-కేవైసీ పురోగతిపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి,జూన్ 23(జనంసాక్షి) :**
పెండింగ్‌లో ఉన్న ఎల్పీజీ వినియోగదారులు బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణ (బా) / ఈ-కేవైసీ ప్రక్రియను జూన్ 30లోగా పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి గ్యాస్ ఏజెన్సీలను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల (ఓ ఎం సి ఎస్) ప్రతినిధులు, ఎల్పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి ఎల్పీజీ ఈ-కేవైసీ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎల్పీజీ వినియోగదారులను గుర్తించి ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు,గ్రామ సభలు, ప్రజా ప్రకటనలు తదితర మార్గాల ద్వారా విస్తృత అవగాహన కల్పించి ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలని గ్యాస్ ఏజెన్సీలకు ఆదేశించారు.
దీపం, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పి ఎం యు వై), డీబీటీఎల్ (పహల్), మహాలక్ష్మి పథకం, ఇతర సబ్సిడీ పథకాల లబ్ధిదారులు ఆధార్ సీడింగ్, ఈ-కేవైసీ, బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని తెలిపారు.ఎల్పీజీ కనెక్షన్ హోల్డర్ మరణించిన సందర్భాల్లో అర్హులైన వారసుల పేరుపై కనెక్షన్ బదిలీ ప్రక్రియను పూర్తి చేసి, అనంతరం ఈ-కేవైసీ, బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణ చేయించుకోవాలని సూచించారు.ఇంకా బయోమెట్రిక్ ఆధార్ ధృవీకరణ (బి ఏ ఏ) / ఈ-కేవైసీ పూర్తి చేయని ఎల్పీజీ వినియోగదారులు తమ సంబంధిత గ్యాస్ ఏజెన్సీలను సంప్రదించి జూన్ 30లోగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. తద్వారా ఎల్పీజీ సేవలు, సబ్సిడీ ప్రయోజనాల కొనసాగింపులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవచ్చని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కే. శ్రీనాథ్, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్లు,పెద్దపల్లి జిల్లాలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, ఎల్పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు,తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ సమాచారాన్ని పోలీసులకు అందించండి..'

## యాంటీ డ్రగ్ సోల్జర్స్'గా ముందుకు రండి :పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి




**మంథని, (జనంసాక్షి) :**
జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా,జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాదరావు, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జోన్‌లోని కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నాయకత్వంలో డ్రగ్స్ నిర్మూలనను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని తెలిపారు. ఈ లక్ష్యంతో ప్రత్యేకంగా డీజీ స్థాయి అధికారితో "ఈగల్" విభాగాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం చేపడుతున్న డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలకు స్థానిక పోలీసులు,సర్కిల్ అధికారులు,ఏసీపీలు సమన్వయంతో పనిచేస్తూ ప్రత్యేక సమయం కేటాయిస్తున్నారని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.విద్యకు ప్రాధాన్యత ఇచ్చే పాఠశాలల నుంచే ప్రతిభావంతులైన విద్యార్థులు ఎదుగుతారని పేర్కొన్నారు.ఈ పాఠశాల నుంచి గతంలో మండల స్థాయి టాపర్ రావడం అభినందనీయమని, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి టాపర్లుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు కేంద్ర నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుందని హెచ్చరించారు. తాము మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటమే కాకుండా,ఇతరులను కూడా వాటి నుంచి దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు.ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను వినియోగిస్తున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఇందుకోసం 100 లేదా 1908 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల వినియోగంపై సమాచారం అందించి సమాజాన్ని రక్షించడంలో ప్రతి విద్యార్థి "యాంటీ డ్రగ్ సోల్జర్"గా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గంజాయి,మత్తు పదార్థాలకు సంబంధించిన చట్టవ్యతిరేక కార్యకలాపాల సమాచారం మీలో ఎవరు పోలీసులకు అందిస్తారని డీసీపీ ప్రశ్నించగా, విద్యార్థులందరూ చేతులు ఎత్తి డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందిస్తామని తమ మద్దతు తెలిపారు. అలాగే,కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'యాంటీ డ్రగ్ సోల్జర్' సెల్ఫీ పాయింట్ వద్ద విద్యార్థులు ఫోటోలు దిగారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ 'యాంటీ డ్రగ్ సోల్జర్'గా మారి సమాజంలో అవగాహన కల్పించాలని,డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని డీసీపీ బి.రామ్ రెడ్డి,ఏసీపీ ఎం.రమేష్ పిలుపునిచ్చారు.



### మన ఊరు-మన భద్రత, మన బాధ్యత"తో

# విద్యార్థుల్లో చైతన్యం

**సిరికొండ జూన్ 23 (జనం సాక్షి):**
సిరికొండ మండలంలోని రావుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "మన ఊరు?మన భద్రత, మన బాధ్యత" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్ జే. రామకృష్ణ విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలు, మహిళల భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులకు స్పందించవద్దని సూచించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలపై దృష్టి సారించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొడిగెల రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.




## ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన సత్యశోధక్ విద్యార్థిని శ్రీజ

**సిరికొండ, జూన్ 23 (జనం సాక్షి):**
రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) ట్రిపుల్ ఐటీ మహబూబ్‌నగర్‌లో ప్రవేశం పొందిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని డి. శ్రీజను పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఘనంగా సత్కరించారు. పదో తరగతిలో 572 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన శ్రీజ ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణమని ప్రిన్సిపాల్ నర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు ప్రత్యేక జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు.
అనంతరం నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. ట్రిపుల్ ఐటీ ప్రవేశం శ్రీజ జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి కుటుంబానికి, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు లలిత, మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని శ్రీజను అభినందించారు.

### వర్షాకాలంలో పరిశుభ్రత పాటించని

# హోటళ్లు, రెస్టారెంట్లపై కఠిన చర్యలు

### తనిఖీల్లో పలు లోపాలు గుర్తించిన ఆహార భద్రతా అధికారి

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 23 (జనంసాక్షి)**
వర్షాకాలంలో వాహక జనిత అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు అధికంగా ఉన్న నేపథ్యంలో కామారెడ్డి పట్టణంలోని నూతన బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న పలు హోటళ్లు, రెస్టారెంట్లను ఆహార భద్రతా అధికారి జి. విక్రమ్ మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా కొన్ని ఆహార వ్యాపార సంస్థల్లో మూతలు లేకుండా ఆహార పదార్థాలను నిల్వ చేయడం, అపరిశుభ్రమైన వంటశాలలు నిర్వహించడం, ఆహార తయారీ సిబ్బందికి ఆరోగ్య ధృవపత్రాలు లేకపోవడం, గ్లౌజులు మరియు హెడ్ క్యాప్‌లు ధరించకపోవడం వంటి లోపాలు గుర్తించారు. సంబంధిత యాజమాన్యా లకు వెంటనే లోపాలను సరిదిద్దాలని సూచిం చారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు వంటి వాహకాల ద్వారా వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున జిల్లాలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, ఇతర ఆహార వ్యాపార సంస్థలు పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆహార భద్రతా అధికారి హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన జారీ చేసిన ముఖ్య సూచనలు చేశారు. హోటల్, రెస్టారెంట్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమలు, ఈగలు వంటివి ఆహార పదార్థాల వద్ద చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆహార పదార్థాలను తప్పనిసరిగా మూతలతో భద్రపరచాలన్నారు. సురక్షితమైన, శుద్ధి చేసిన తాగునీటిని మాత్రమే వినియోగించాలని పేర్కొన్నారు. వంట వడ్డన సిబ్బంది పరిశు భ్రమైన దుస్తులు, గ్లౌజులు, హెడ్ క్యాప్‌లు ధరిం చాలని చెత్తను ప్రతిరోజూ మూత ఉన్న డస్ట్‌బిన్ లలో సేకరించి సకాలంలో తొలగించాలన్నారు. నిర్దేశించిన ఆహార భద్రతా ప్రమాణాలను పాటించని సంస్థలపై ఆహార భద్రతా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆహార భద్రతా అధికారి జి. విక్రమ్ హెచ్చరించారు.



# కామారెడ్డి జిల్లా డీఈఓ మల్లికార్జున్‌కు సన్మానం

**భిక్కనూరు జూన్ 23 (జనంసాక్షి):**



కామారెడ్డి జిల్లా ఇటీవల నూతన జిల్లా విద్యాశాఖాధికారిగా బదిలీపై వచ్చిన మల్లికార్జున్‌ను మంగళవారం అఖిల భారతీయ ప్రజాసేవ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు.

**పాఠశాలల్లో ఆర్.టీ.ఐ బోర్డులతో పాటు ఉపాధ్యాయుల విద్య అర్హత తో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలి**

ఈ సందర్భంగా ?సన్మానం అనంతరం కమిటీ కామారెడ్డి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మోతే లావణ్య మీడియాతో మాట్లాడారు,జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సమాచార హక్కు చట్టం-2005 కు సంబంధించిన బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని,మరియు ప్రైవేట్ పాఠశాలలో విద్య బోధన నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల విద్య అర్హతతో పాటు,విద్య బోధనలో వారి అనుభవంతో పూర్తి వివరాలతో పాఠశాలలో ఉపాధ్యాయుడు విద్యబోధన చేసే సబ్జెక్ట్ తో పాటు బోర్డు ఏర్పాటు చేయాలని నూతన డీఈఓను కోరినట్లు ఆమె తెలిపారు.అలాగే పాఠశాలల్లో సెక్షన్ 4(1)(ఎ) నిబంధనలను పక్కాగా అమలు చేయాలి. ?సమాచార చట్టానికి సంబంధించిన రిజిస్టర్-1, రిజిస్టర్-2 లను నిర్వహించాలి. ?ఈఅంశాలపై డీఈఓకు ప్రత్యేకంగా వినతిపత్రం అందజేసినట్లు లావణ్య పేర్కొన్నారు.

**పకడ్బందీగా చట్టాన్ని అమలు చేస్తాం: డీఈఓ**

**కమిటీ విన్నపాలపై నూతన డీఈఓ**

మల్లికార్జున్ సానుకూలంగా స్పందించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సమాచార హక్కు చట్టాన్ని అత్యంత పకడ్బందీగా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. విద్యాశాఖలో పారదర్శకతను పెంపొందిస్తూ, ప్రతి ఒక్కరికీ జవాబుదారీగా ఉంటామని ఈ సందర్భంగా డీఈఓ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీకి చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో సమస్యలు పరిష్కరించాలి: డీవైఎఫ్ఐ

**కరీంనగర్ టౌన్, జూన్ 23 ( జనంసాక్షి )**
కరీంనగర్‌లోని రాంనగర్ ప్రాంతంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఆయుష్ హెడ్‌క్వార్టర్) వైద్యశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. నరేష్ పటేల్ డిమాండ్ చేశారు. మంగళవారం డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆసుపత్రిని సందర్శించి అక్కడి వైద్య సేవలు, మౌలిక వసతులు, మందుల లభ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రిలో అవసరమైన మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో రోగులు బయట మెడికల్ షాపుల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందని అన్నారు. సరైన ల్యాబ్ సౌకర్యాలు లేకపోవడంతో ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయించాల్సి వస్తోందని, దీంతో పేద ప్రజలపై అదనపు భారం పడుతోందని తెలిపారు. ఆసుపత్రిలో వాష్‌రూమ్‌లు, తాగునీటి సౌకర్యాలు సరిగా లేకపోవడం, చిన్నపాటి వర్షానికే భవనంలోకి నీరు చేరడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించాల్సిన వెల్నెస్ సెంటర్ మూసివేయబడటం సరికాదని, వెంటనే ప్రారంభించాలని కోరారు. వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, సరిపడా బెడ్లు, కుర్చీలు కూడా లేవని తెలిపారు. సీసీ కెమెరాలు, ఫ్యాన్లు, లైటింగ్, షెడ్లు,




దివ్యాంగులకు అనుకూల ర్యాంపులు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, అవసరమైన మందులు, వైద్య పరికరాలు, ల్యాబ్ సౌకర్యాలు అందుబాటులో ఉంచడంతో పాటు ఆసుపత్రి పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, రాజ్‌కుమార్, కృష్ణ, కోశాధికారి అరవింద్, జిల్లా నాయకులు లక్ష్మణ్, కౌశిక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 30 తర్వాత వీరికి గ్యాస్ కనెక్షన్ రద్దు..

### కేంద్రం కీలక ఆదేశాలు.. మీరూ ఉన్నారా..

**ముస్తాబాద్ జూన్ 23( జనం సాక్షి)**
ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ నుండి పీఎన్‌జీ కనెక్షన్‌లకు మారేందుకు వినియోగదారులకు ఇచ్చిన గడువు జూన్ 30తో ముగియనుంది. మార్చిలో ఇరాన్-అమెరియా యుద్ధం వల్ల పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ కీలక ఆదేశాల జారీ జారీ చేసింది. అదేంటంటే.. ఒక కుటుంబం ఎల్పీజీ, కనెక్షన్ రెండింటినీ కలిగి ఉండకూడదు. పైప్‌లైన్ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నచోట



పీఎన్‌జీలోకి మారాలి. తమకు ఉన్న ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కనెక్షన్లను సరెండ్ చేయాలి. ఇందుకు 90 రోజుల గడువు ఇవ్వగా.. జూన్ 30తో ముగుస్తుంది. దీంతో ఆతర్వాత ఏం జరుగుతుందనేది సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. పీఎన్‌జీలోకి మారని వినియోగదారుల ఎల్పీజీ కనెక్షన్లను రద్దు చేస్తారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్యాస్ కనెక్షన్లు కట్. ఒకప్రాంతంలో పిఎన్ జీ మౌలిక సదుపాయాలుఉండి, గడువు గురించి ఒక కుటుంబానికి తెలియజేసినప్పటికీ వారు మారకపోతే ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్‌ను నిలిపివేసే అవకాశముంది. ఇప్పటికే కనెక్షన్ కలిగి ఉండి ఇంకా సిలిండర్లను ఉపయోగిస్తున్న వారు వాటిని తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. ఎందుకంటే ఒక కుటుంబం రెండు కనెక్షన్లను ఉపయోగించకూడదనే నిబంధన ఉంది. ఒకవేళ ఇంకా ఒక ప్రాంతానికి చేరుకోకపోతే అక్కడ పైపుల ద్వారా గ్యాస్ అందుబాటులోకి వచ్చే వరకు కనెక్షన్‌ను ఉపయోగించుకోవచ్చు. దేశవ్యాప్తంగా సుమారు లక్ష కుటుంబాలు ఇప్పటికే పీఎన్‌జీకి మారాయి. మార్చి 2026 నుండి 10.02 లక్షల పీఎన్‌జీ కనెక్షన్లకు గ్యాసిఫికేషన్ చేయబడింది. మరో 3.22 లక్షల కనెక్షన్లకు మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయి. దీంతో పీఎన్జీ కనెక్షన్ల మొత్తం 13.24 లక్షలకు చేరుకుంది. దాదాపు 9.94 లక్షల మంది వినియోగదారులు కొత్త కనెక్షన్ల కోసం నమోదు చేసుకున్నారు. డెడ్ లైన్ కొద్ది రోజులే. గడువు తేదీకి కేవలం కొన్ని రోజులే మిగిలి ఉన్నందున ప్రజలు చివరి నిమిషం వరకు వేచి ఉండవద్దని అధికారులు సూచిస్తున్నారు. ముందుగానే జాగ్రత్తలు తీసుకుని ప్రభుత్వ ఆదేశాలు పాటించడం వల్ల వంటగ్యాస్ సరఫరాలో చివరి నిమిషంలో కలిగే అంతరాయాలను నివారించవచ్చు. ఇక పైపుల ద్వారా వచ్చే గ్యాస్‌కు మారే ప్రక్రియను సులభతరం చేసుకోవచ్చు. తమ ప్రాంతంలో పైపుల ద్వారా గ్యాస్ సేవ అందుబాటులో ఉన్నప్పటికీ.. ఇంకా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు ఉపయోగిస్తుంటే జూన్ 30 లోపు దరఖాస్తు చేసుకోవడం ప్రారంభించాలని అధికారులు సూచిస్తున్నారు. లేకపోతే ప్రస్తుతం ఉన్న ఎల్పీజీ కనెక్షన్ రద్దయ్యే ఛాన్స్ ఉంది. ఇప్పటికైనా వినియోగదారులు అలర్ట్ అయితే మంచిదని చమురు కంపెనీలు సూచిస్తున్నాయి.



## శిశు మందిర్‌లో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం

**కరీంనగర్ టౌన్ జూన్ 23 ( జనం సాక్షి)**
కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుమన్ రెడ్డి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ ఆరోగ్యకర జీవనశైలి, మంచి స్నేహాలు, సానుకూల ఆలోచనలతో మత్తు పదార్థాలకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎస్ఆర్ఆర్ కళాశాలలో బీకాం విద్యార్థులకు

## ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై ప్రత్యేక శిక్షణ

**కరీంనగర్ టౌన్, జూన్ 23 ( జనంసాక్షి)**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో డిజిటల్ లిటరసీని పెంపొందించడంతో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'అన్న అక్క మెంటార్షిప్' కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ టీచింగ్ ఇంటర్న్షిప్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాలలో నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని




ప్రారంభించారు. ఇందులో భాగంగా మొదటి రోజు బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ ఐదవ సెమిస్టర్ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డిజిటల్ లెర్నింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్న అక్క మెంటార్షిప్ కార్యక్రమం ద్వారా కళాశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే అవకాశాన్ని పొందుతున్నారని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అలవరచుకోవాలని సూచించారు. శిక్షకులుగా వ్యవహరించిన కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగ అధ్యాపకులు జడల రమేష్, ప్రేమ్ చంద్, చౌదరి, వేములవాడ శ్రీనివాస్ మహేందర్‌లు విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ అండ్ అప్లికేషన్స్, కోడింగ్, పైతాన్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్, డిజిటల్ లెర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, టెక్నాలజీని సురక్షితంగా మరియు బాధ్యతాయుతంగా వినియోగించే విధానాలపై సమగ్ర శిక్షణ అందించారు. కళాశాల నోడల్ అధికారులు మధు రాజేష్, డాక్టర్ ఎం. మల్లారెడ్డి, ఎం. ఆంజనేయులు మాట్లాడుతూ శిక్షణ పొందిన ఐదవ సెమిస్టర్ విద్యార్థులు జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు తమకు కేటాయించిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 30 గంటలపాటు డిజిటల్ లిటరసీ, కంప్యూటర్ పరిజ్ఞానం, ఏఐ ఆధారిత విద్యా అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందడంతో పాటు ఉన్నత విద్యపై ఆసక్తి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. నితిన్, కామర్స్ విభాగాధిపతి టి. రాజయ్య, ఉన్నత విద్య ఐకాస చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, నోడల్ అధికారులు మధు రాజేష్, డాక్టర్ ఎం. మల్లారెడ్డి, ఎం. ఆంజనేయులు, శిక్షకులు చౌదరి, వేములవాడ శ్రీనివాస్, జడల రమేష్, ప్రేమ్ చంద్, అటానమస్ సమన్వయకర్త మరియు స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, ఐక్యూఏసీ సమన్వయకర్త హర్ జ్యోత్ కౌర్, అధ్యాపకులు డాక్టర్ కరుణాకర్, డాక్టర్ ఎం. ప్రభాకర్, రాజు, శంకరయ్య, డాక్టర్ ఆర్. రామకృష్ణ, డాక్టర్ అర్జున్, డాక్టర్ బి. నరేష్, ఎం. శిరీష, అరవింద్, నర్మద, రాములు, మల్లేశం, పూర్ణచందర్, గౌతమి, ప్రజ్ఞతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.


## మద్యపానం నిషేధ తీర్మానం

### బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్

**సదాశివనగర్ జూన్ 23 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో సంపూర్ణ మద్యపానం నిషేధానికి గ్రామపంచాయ తీచే అనుకూలంగా తీర్మానం చేశారు. గ్రామంలో మద్యం విక్రయాలు, బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో శాంతిభద్రతలు, యువత భవిష్యత్తు, మహిళల సంక్షేమం దృష్ట్యా మద్యపానాన్ని పూర్తిగా నిరోధించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం విక్రయాలకు పాల్పడినా వారిపై పోలీసులు, ఎక్సైజ్ అధికారులు చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. గ్రామాన్ని మద్యరహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని, యువత మద్యానికి




దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కొత్తపల్లి రైతు వేదికలో విత్తన మేళా ప్రారంభం

కొత్తపల్లి, జూన్ 23 (జనం సాక్షి): రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటు లో ఉంచేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న "విత్తన మేళా" కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం ప్రారంభించారు. ఈ విత్తన మేళా జూన్ 23 నుంచి జూన్ 30 వరకు కొనసాగనుంది. కొత్తపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఈ మేళాలో స్థానిక విత్తన డీలర్ల ద్వారా వరి, పప్పుధాన్యాలు, నూనె గింజలు, కూర గాయలు తదితర పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలను రైతులకు ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రభుత్వం సూచించిన ఏడు వరి సన్న రకాల విత్తనాలను కూడా ప్రత్యేకంగా అందుబాటు లో ఉంచారు.విత్తన మేళా ద్వారా రైతులు ధృవీకరించబడిన విత్తనాలను కొనుగోలు చేయడంతో పాటు నకిలీ విత్తనాలపై అవగాహన పొందే అవకాశం కలుగుతుం దని అధికారులు తెలిపారు. దీంతో పంట దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం




మెరుగుపడేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, రైతు సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, డీడీఏ ఎఫ్‌టీసీ దామోదర్, ఏడీఏ ఎఫ్‌టీసీ ఉష, వ్యవసాయ అధికారి అనూష, ఎఫ్‌సీఓ తిరుమలేశ్వర్, మండల వ్యవసాయ అధికారి సంతోష్ కుమార్, ఇఫ్కో జిల్లా మేనేజర్ బాలాజీ, ఏఈఓ ఫజిల్, 17వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత చంద్రశేఖర్, 18వ డివిజన్ కార్పొరేటర్ వాసాల రమేష్, ఏఎంసీ డైరెక్టర్ ఖాజా ఖాన్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వీణవంక వితంతువుల పట్ల వివక్ష తగదు

## సర్పంచ్ అందే శ్రీమతి

**వీణవంక జూన్ 23(జనంసాక్షి)** వీణవంక మండలంలోని వల్బాపూర్ గ్రామంలో ప్రపంచ వితంతువుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళ వారం రోజున బాలవికాస ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అందే శ్రీమతి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భర్తలను కోల్పోయిన మహిళల పట్ల ఇంటా,బయటా వివక్ష కొనసాగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల్లో విద్య,చైతన్యం పెంపొందితేనే ఇటువంటి దురాచారాలకు అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు. సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రతి మహిళ ముందుకురావాలని పిలుపు నిచ్చారు. జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ, అనారోగ్యం లేదా రోడ్డు ప్రమాదాల కారణంగా భర్తలను కోల్పోయిన మహిళలు ఎందుకు సామాజిక శిక్షలు అనుభవించా లని ప్రశ్నించారు.పుట్టుకతో వచ్చిన హక్కులను, సంప్రదాయాల పేరుతో మహిళల నుంచి దూరం చేయడం తగదని



అన్నారు. వితంతువుల పట్ల వివక్ష చూపడం నేరమని, పుట్టింటి వారైనా,అత్తింటి వారైనా తమ వైఖరిని మార్చుకోవాలని సూచించారు. అలాగే,భార్యను కోల్పోయిన పురుషులు పునర్వివాహాలు చేసుకున్నట్లే, భర్తను కోల్పోయిన మహిళలకు కూడా పునర్వి వాహాలకు కుటుంబ సభ్యులు ప్రోత్సాహం అందించాలని ఆమె కోరారు. బాలవికాస సభ్యురాలు హైమావతి మాట్లాడుతూ, వితంతువుల పట్ల కొనసాగుతున్న వివక్ష, దురాచారాలనుఇకపై సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు కె.సుమలత, ఎ.స్వాతి, ఆసియా తదితరులు పాల్గొనగా గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై సీఐటీయూ ఉద్యమం

**కరీంనగర్ టౌన్, జూన్ 23 ( జనం సాక్షి)** అమెరికా, యూరోపియన్ యూనియన్, బ్రిటన్, స్విట్జర్లాండ్ తదితర దేశాలతో భారత్ కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు రైతులు, కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద్ రెడ్డి అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఐటీయూ జిల్లా సదస్సు సిహెచ్ భద్రయ్య అధ్యక్షతన ముకుందలాల్ మిశ్రా భవన్‌లో జరిగింది.ఈ సందర్భంగా ముకుంద్ రెడ్డి మాట్లాడుతూ, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు పెరిగి పత్తి, మొక్కజొన్న, పాల రైతులు నష్టపోతారని పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, విబి గ్రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించాలని, కనీస వేతనాన్ని నెలకు రూ.26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై నెలరోజుల పాటు జిల్లాలో సభలు, సమావేశాలు, కార్నర్ మీటింగ్‌ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.సమావేశంలో సిహెచ్ భద్రయ్య, గట్టు సతీష్, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, రమేష్, చంద్రారెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.





# శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ వేడుకలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 23 (జనంసాక్షి) వేములవాడ భాజపా పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘన నివాళులర్పించిన అనంతరం భాజపా రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఒకే దేశం ఒకే పార్టీ అనే నినాదంతో 1901 జన్మించిన వారు 53 ఏళ్ల సుదీర్ఘమైన జీవితంలో భారతీయ జనతా పార్టీకి ఎన్నో విధాల సేవలు అందించారన్నారు.వారి ఆశయాలకు అనుకూలంగా ఇప్పటికీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి అవతరించిందన్నారు.

అనంతరం పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ 1951లో భారత దేశంలో మొదటి హిందూ రాజకీయ పార్టీగా భారతీయ జనసంగు స్టాపించి భారతదేశ ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన గొప్ప మహానుభావుడన్నారు.ఎఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి సంటి మహేష్, రాష్ట్ర నాయకులు రేగుల రాజు, కోల కృష్ణస్వామి, కౌన్సిలర్లు వంగల శ్రీనివాసు, కొండ్లేపు ముత్యం, మైలారం శ్రీనివాస్ నాయకులు రేగుల మల్లికార్జున్, పిన్నింటి హనుమాన్లు, బోనాల శివ,కటకం శ్రీనివాస్, జవ్వాజి శేఖర్,చిక్కుడు మల్లేశం,సగ్గు రాహుల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పెగడాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

# విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**బోధన్, జూన్ 23 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్



రూరల్ ఎస్సై ఎం. రాజశేఖర్ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, మానవ అక్రమ రవాణా ప్రమాదాలు, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు మరియు మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, తెలియని వ్యక్తుల మాటలను నమ్మరాదని, ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు మరియు మంచి అలవాట్లపై దృష్టి పెట్టాలని బోధన్ రూరల్ ఎస్సై ఎం రాజశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది మరియు సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్టేడియంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన క్రీడాకారులు, అధికారులు

## ప్రపంచ హ్యాండ్‌బాల్ దినోత్సవం

# 2026 వేడుకలు ఘనంగా నిర్వహణ

**కరీంనగర్ కల్చరల్, జూన్ 23 ( జనం సాక్షి)** ప్రపంచ హ్యాండ్‌బాల్ దినోత్సవం-2026ను పురస్కరించు కుని కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యాండ్‌బాల్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడా నిర్వాహకులు, అధికారులు ఒకేచోట చేరి వేడుకల్లో పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. హ్యాండ్‌బాల్ క్రీడ పట్ల యువతలో మరింత ఆసక్తి పెంపొందించేందుకు, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయడానికి సంఘటిత కృషి అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ స్థాయిలో భారత హ్యాండ్‌బాల్ క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకర జీవన విధానం పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. హ్యాండ్‌బాల్ వంటి జట్టు క్రీడలు సమన్వయం, ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయని చెప్పారు.వేడుకల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి బసర వేణి లక్ష్మణ్, ఖజాంచి నమిలకొండ ప్రభాకర్, సంయుక్త కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు దాసరి మల్లేశం, సంపూర్ణ, హ్యాండ్‌బాల్ కోచ్ మూల వెంకటేష్, పీఈటీలు అమర్, రాజు, శివాజీ, సాయి రమేష్, డీఏఎస్ సిబ్బంది, సీనియర్ క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హ్యాండ్‌బాల్ క్రీడాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, భవిష్యత్తులో మరిన్ని శిక్షణా శిబిరాలు, పోటీలు నిర్వహించి యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.





## ముస్తాబాద్ రైతు వేదికలో విత్తన మేళా సబ్సిడీపై కందుల మినీకిట్ల పంపిణీ

ముస్తాబాద్ జూన్ 23 (జనం సాక్షి)

ముస్తాబాద్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళా (సీడ్ మేళా) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు నాణ్యమైన విత్తనాల వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా 30 మంది రైతులకు 100 శాతం సబ్సిడీపై కందులు (రెడ్‌గ్రామ్) మినీకిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీమతి కె. అనూష మాట్లాడుతూ, రైతులు ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను ఉపయోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అలాగే ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు తమ ప్రాంతానికి అనుకూలమైన సన్న రకాల వరి సాగు చేపట్టడం ద్వారా మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు.ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి రైతులకు ఆయిల్ పామ్ సాగు ప్రాధాన్యత, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సౌకర్యాలు దీర్ఘకాలిక ఆదాయ అవకాశాల గురించి వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు అనూష, ఎం. నరేష్, ఎం. రేవతి, బి. అఖిల రైతులకు విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, పంటల నిర్వహణ, ఎరువుల సమతుల్య వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొండల్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్ల బాల్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు. రైతులు ప్రభుత్వ వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలతో సాగు చేపట్టి అధిక దిగుబడులు,అధికఆదాయంసాధించాలని అధికారులు కోరారు.

## బాధితురాలికి ఎల్‌ఓసి అందజేత..

ముత్తారం జూన్ 23(జనంసాక్షి)



మండలంపోతారం గ్రామానికి చెందిన నిలం రవళి ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు విన్నవించడంతో వారు స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ ఓ సి ద్వారా రూ. 1,50,000/- రూపాయల చెక్కును బాధితురాలుకి మంగళవారం అందజేసినారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## తహసిల్దార్ కార్యాలయంలో అధికారుల కొరత

- అధికారుల కొరతతో రెవెన్యూ కార్యాలయంలో సేవలు స్తంభనం
- భూముల రిజిస్ట్రేషన్లు, ధ్రువపత్రాల జారీకి తీవ్ర అంతరాయం
- విద్యార్థులకు తప్పని తిప్పలు
- కలెక్టర్ జోక్యం చేసుకోవాలని ప్రజల విజ్ఞప్తి



శంకరపట్నం, జూన్ 23 జనంసాక్షి: శంకరపట్నం మండల తహసీల్దార్ కార్యాలయంలో కీలక అధికారుల కొరత కారణంగా ప్రజలకు అందాల్సిన రెవెన్యూ సేవలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రత్యూష బదిలీపై వెళ్లగా, డిప్యూటీ తహసీల్దార్ ఖాదర్ పదోన్నతిపై ఇతర ప్రాంతానికి స్థానచలనం పొందారు. ఇదే సమయంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తహసీల్దార్ కె. సురేఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో కార్యాలయంలో ముగ్గురు కీలక అధికారులు లేకపోవడంతో పరిపాలనపై ప్రభావం పడింది.దీంతో భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన రెవెన్యూ ప్రక్రియలు, దరఖాస్తుల పరిశీలన, ఇతర పరిపాలనా సేవలు ఆలస్యమవుతున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు విద్యా ప్రవేశాలు, స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగ దరఖాస్తుల కోసం అవసరమైన కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాలు పొందేందుకు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వివిధ పనుల కోసం వచ్చే రైతులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు అధికారుల లేమితో నిరాశ చెందుతూ వెనుదిరుగుతున్నారని స్థానికులు చెబుతున్నారు. తాత్కాలిక ఏర్పాట్లతోనైనా అధికారులు నియమించి, రెవెన్యూ సేవలు సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఈ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి శంకరపట్నం తహసీల్దార్ కార్యాలయానికి అవసరమైన అధికారులను నియమించి, పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సేవలను వేగవంతం చేయాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శంకరపట్నంలో డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

శంకరపట్నం, జూన్ 23 జనం సాక్షి



భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, తొలి జాతీయ అధ్యక్షుడు డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా శంకరపట్నం మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ మండలాధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, దేశ సమైక్యత, జాతీయత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, నాయకులు దొంగల రాములు, దాసరపు నరేందర్, రాసమల్ల శ్రీనివాస్, ఎలుకపెల్లి సంపత్, బిజిలి సారయ్య, కనకం కుమార్, గుల్ల రాజు, సంతోష్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## మొగిలిపేట రైతు వేదికలో విత్తనమేళా

మల్లాపూర్ జూన్23 (జనంసాక్షి) :

మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట రైతు వేదికలో విత్తనమేళా కార్యక్రమంలో భాగంగా మంగళవారం కంది విత్తనాలను రైతులకు పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లావణ్య వ్యవసాయ విస్తరణ అధికారి వినీత వైష్ణవి ఆత్మ చైర్మన్ వాకిటి భూమ రెడ్డి రైతులు గోల్కొండ రమేష్ తూర్పు రాజన్న సురేష్ శ్రీనివాస్ రాజేందర్ రాములు పెద్దిరెడ్డి లావణ్య సులోచన తదితరులు పాల్గొన్నారు.

## రెండు పడకల ఇండ్లను పరిశీలించిన తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్. ఈశ్వరయ్య





గన్నేరువరం, జూన్ 23 (జనంసాక్షి): గన్నేరువరం మండల పరిధిలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, గుడిసె వాసుల ధృవీకరణతో పాటు గన్నేరువరం మండల కేంద్రంలో రెండు పడకల ఇండ్లను తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ సీనియర్ కన్సల్టెంట్ ఎస్. ఈశ్వరయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్ గ్రామాల్లో లబ్ధిదారుల వివరాలను, నివాస పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గన్నేరువరం మండల కేంద్రంలో రెండు పడకల ఇండ్ల నిర్వహణను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హులైన గుడిసె వాసులను గుర్తించి గృహ సదుపాయాల కల్పనతో పాటు, ఇప్పటికే నిర్మించిన రెండు పడకల ఇండ్ల పరిస్థితులను సమీక్షించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, డీఈ వెంకటరమణ, డీఈ ప్రవీణ్, డీఈ శ్రీలత, హౌసింగ్ ఏఈ మహేందర్, ఎంపీఓ సురేందర్ పంచాయతీ కార్యదర్శులు రాజేష్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

ముస్తాబాద్ జూన్ 23 (జనం సాక్షి)



భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి బలిదాన్ దివస్' సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద డా, శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్,ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి , చిట్నేని శ్రీనివాస్ రావు, కరెడ్ల రమేష్ రెడ్డి, మెంగని మహేందర్, బాధ నరేష్, తాండ్ర రామ్ గోపాల్, కామెటికారి,పద్మ,పప్పులశ్రీకాంత్,దీటిసత్తయ్య,వేణ ుగోపాల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు సొల క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు చేయాలని ఒక దేశం లో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు , రెండు జెండాలు ఉండకూడదు అని కశ్మీర్ భారత్ లోని అంతర్ భాగమేనని పోరాడారు వినాయక్ దామోదర్ సావర్కర్తో బాటు ముఖర్జీ కూడా భారతదేశంలో హిందూజాతీయ వాదపు, ముఖ్యంగా హిందుత్వ ఉద్యమమునకు ప్రముఖుడిగా పరిగణించబడతాడు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, విశ్వహిందూ పరిషత్తు మద్దతుదారులచే మంచి గౌరవానికి పాత్రుడయ్యాడు. 1960, 70 దశకాలలో భారతీయ జనసంఘ్ పార్టీకి ఆ తదనంతరం భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి దోహదపడిన అటల్ బిహారీ వాజపేయికి శ్యాంప్రసాద్ ముఖర్జీ మంచి మార్గనిర్దేశం చేశాడు. 1998 ఆగస్టు 27 నాడు అహ్మదాబాదు కార్పొరేషన్ ఒక వారధికి ముఖర్జీ పేరు పెట్టింది. 2001లో భారత పరిశోధనా సంస్థ అయిన ముఖర్జీ పేరిట ఫెల్లోషిప్‌ను స్థాపించింది . శ్యాంప్రసాద్ ముఖర్జీ ఫెలోషిప్ భారతదేశంలో పిహెచ్‌డి చేయడానికి ఒక అత్యున్నతమైన ఫెలోషిప్‌గా గుర్తింపు పొందినది. జూనియర్ రీసెర్చి ఫెలోషిప్ చేసిన మొదటి 20% వారికే ఈ అర్హత పరీక్షకు అవకాశం ఉంటుంది. 2015 లో భారత ప్రభుత్వం శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ ని ప్రారంభించింది, దీని లక్ష్యం 300ల రూర్బన్ ప్రాంతాలని పట్టణ కేంద్రాలుగా తీర్చిదిద్ది మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం. దీనిని భారత ప్రధాని నరేంద్ర మోడి ప్రారంభించారు. అన్నారు.

డ్రగ్స్ సమాచారాన్ని పోలీసులకు అందించండి

## ‘యాంటీ డ్రగ్ సోల్జర్స్’గా ముందుకు రండి..

### పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి..




**గోదావరిఖని, జనంసాక్షి :**
జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాదరావు, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జోన్‌లోని కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నాయకత్వంలో డ్రగ్స్ నిర్మూలనను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని తెలిపారు. ఈ లక్ష్యంతో ప్రత్యేకంగా డీజీ స్థాయి అధికారితో “ఈగల్” విభాగాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం చేపడుతున్న డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలకు స్థానిక పోలీసులు, సర్కిల్ అధికారులు, ఏసీపీలు సమన్వయంతో పనిచేస్తూ ప్రత్యేక సమయం కేటాయి స్తున్నారని తెలిపారు. గంజాయి, మాద కద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. విద్యకు ప్రాధాన్యత ఇచ్చే పాఠశాలల నుంచే ప్రతిభా వంతులైన విద్యార్థులు ఎదుగుతారని పేర్కొన్నారు. ఈ పాఠశాల నుంచి గతంలో మండల స్థాయి టాపర్ రావడం అభినందనీయమని, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి టాపర్లుగా ఎదగాలని విద్యార్థు లకు సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు కేంద్ర నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుందని హెచ్చరించారు. తాము మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటమే కాకుండా, ఇతరులను కూడా వాటి నుంచి దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను వినియోగిస్తున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఇందుకోసం 100 లేదా 1908 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల వినియోగంపై సమాచారం అందించి సమాజాన్ని రక్షించడంలో ప్రతి విద్యార్థి “యాంటీ డ్రగ్ సోల్జర్”గా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించిన చట్టవ్యతిరేక కార్యకలాపాల సమాచారం మీలో ఎవరు పోలీసులకు అందిస్తారని డీసీపీ ప్రశ్నించగా, విద్యార్థులందరూ చేతులు ఎత్తి డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందిస్తామని తమ మద్దతు తెలిపారు. అలాగే, కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ‘యాంటీ డ్రగ్ సోల్జర్’ సెల్ఫీ పాయింట్ వద్ద విద్యార్థులు ఫోటోలు దిగారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ‘యాంటీ డ్రగ్ సోల్జర్’గా మారి సమాజంలో అవగాహన కల్పించాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని డీసీపీ బి.రామ్ రెడ్డి, ఏసీపీ ఎం.రమేష్ పిలుపునిచ్చారు.



**రామగుండం జెన్కో పర్యటనలో..రాష్ట్ర ఇందన శాఖ కార్యదర్శి, జెన్కో సీఎండీని కలిసిన కాంగ్రెస్ నాయకులు..**

**అంతర్గాం, జనంసాక్షి :**
రామగుండంలో మూసివేయబడిన 62.5 మెగావాట్ల విద్యుత్ కేంద్రం స్థానంలో 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్రం పునఃప్రారంభానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర ఇందన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, జెన్కో సీఎండీ హరీష్ రావును మంగళవారం ఉదయం రామగుండం జెన్కోను సందర్శించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఆర్ఎంసీ డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు దీటి బాలరాజు, కార్పొరేటర్లు ఎండీ. ముస్తఫా, ఈసంపెల్లి అంజయ్య, మాజీ కార్పొరేటర్ సలీం, మహమ్మద్, రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరి ప్రసాద్, నాయకులు ఉస్మాన్, షరీఫ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం రామగుండం ప్రాంత అభివృద్ధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి, ప్లాంటును వీలైనంత త్వరగా ప్రారంభించాలని వారు కోరారు. ఈ ప్రాజెక్టు ద్వారా రామగుండం ప్రాంతానికి పారిశ్రామికంగా, ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని నాయకులు తెలిపారు.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ సందర్భంగా నివాళులు

### డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ సందర్భంగా నివాళులర్పించిన బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్

**గన్నేరువరం, జూన్ 23 (జనంసాక్షి):**
డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ సందర్భంగా మంగళవారం గన్నేరువరం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు తిప్పర్తి నీకేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. తిప్పర్తి నికేశ్ మాట్లాడుతూ.. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప జాతీయవాది, విద్యావేత్త, దేశ సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ కి బలిదాన దివస్ సందర్భంగా ఘన నివాళులు అర్పించమని అన్నారు. “ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు ప్రధానులు, రెండు జెండాలు ఉండవు” అనే దృఢ సంకల్పంతో జమ్మూ-కాశ్మీర్ సంపూర్ణ విలీనానికి ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో చిరస్మరణీయం. దేశ సమగ్రత, జాతీయ ఏకత్వం భారత మాత గౌరవం కోసం ఆయన చేసిన త్యాగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం. 1953 జూన్ 23న దేశ సమైక్యత కోసం పోరాడుతూ ఆయన చేసిన పరమ త్యాగం భారత జాతి ఎప్పటికీ మరువలేనిది. ఆయన ఆశయాలు, దేశభక్తి, సేవా తత్వం నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ సందర్భంగా వారికి శతకోటి వందనాలు. వారి త్యాగం, సేవలు ఎల్లప్పుడూ దేశ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గన్నేరువరం 8వ వార్డు సభ్యులు మచ్చ సాయికృష్ణ, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మచ్చ బాలరాజు, మండల నాయకులు సందవేణి ప్రశాంత్, అటికం రామచంద్రం, మండల ప్రధాన కార్యదర్శులు పుల్లెల రాము, బొమ్మాడి సురేందర్ రెడ్డి, కుర్ర హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామం నుండి ప్రైవేటు పాఠశాలలకు పిల్లలు వెళ్ళవద్దని తీర్మానం



**మల్లాపూర్ జూన్23 (జనంసాక్షి)**
గ్రామం నుండి ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులు వెళ్లవద్దని మల్లాపూర్ మండల్ రత్నాపూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ పాలకవర్గం మరియు తల్లిదండ్రులు, వీడీసీ సభ్యులు కలిసి తీర్మానించారు . ప్రభుత్వం విద్యార్థుల కోసం అన్ని విధాల సదుపాయాలు కల్పిస్తున్న సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే గ్రామ పిల్లలు చదవాలని ముఖ్య ఉద్దేశంతో ఈ తీర్మానం తీసుకున్నట్టు గ్రామ సర్పంచ్ గొండ రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఏరియా-1లో 20వ త్రైపాక్షిక భద్రతా సమీక్ష సమావేశం

**◆డీజీఎంఎస్ ఉన్నతాధికారులకు ఘన స్వాగతం**

**◆గనుల భద్రత, ప్రమాదాల నివారణ, కార్మిక సంక్షేమంపై కీలక చర్చలు**



గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో నిర్వహించనున్న 20వ ఏరియా స్థాయి త్రైపాక్షిక భద్రతా సమీక్ష సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డీజీఎంఎస్) ఉన్నతాధికారులకు సోమవారం ఘన స్వాగతం పలికారు. రామగుండం ఏరియా-1 పరిధిలోని ఇల్లందు గెస్ట్ హౌస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు సమావేశ ఏర్పాట్లను పరిశీలించి భద్రతా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్.జి.-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ డీజీఎంఎస్ అధికారులైన డీఎంఎస్ సగేష్ కుమార్ ఎం.ఆర్., డీడీఎంఎస్ (మైనింగ్) దీపక్ కుమార్ ప్రభాకర్, డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) అనిల్ టొప్పో, కోమల్ చౌదరి, డీడీఎంఎస్ (మెకానికల్) డాక్టర్ కౌశిక్ సెంగుప్తా తదితరులకు పూల బొకేలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో గనుల భద్రతా ప్రమాణాల అమలు, కార్మికులకు సురక్షితమైన పనివాతావరణం కల్పించడం, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, యంత్రాల నిర్వహణ, విద్యుత్ భద్రత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై చర్చించారు. గనుల్లో జరుగుతున్న భద్రతా చర్యలను డీజీఎంఎస్ అధికారులు సమీక్షించడంతో పాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేయనున్నట్లు సమాచారం. త్రైపాక్షిక భద్రతా సమీక్ష సమావేశంలో యాజమాన్యం, కార్మిక సంఘాల ప్రతినిధులు, డీజీఎంఎస్ అధికారులు పాల్గొని గనుల్లో ఎదురవుతున్న భద్రతా సవాళ్లపై చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించనున్నారు. ముఖ్యంగా భూగర్భ గనులు, ఓపెన్‌కాస్ట్ గనుల్లో కార్మికుల భద్రతకు సంబంధించిన అంశాలు, ప్రమాదాల నివారణ చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా నిబంధనల అమలు స్థితిగతులపై సమీక్ష జరగనుంది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ శ్రీ లలిత్ కుమార్ మాట్లాడుతూ, సింగరేణిలో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని, కార్మికుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని గనుల్లో భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని తెలిపారు. డీజీఎంఎస్ అధికారుల సూచనలు సంస్థకు మార్గదర్శకంగా నిలుస్తాయని, వాటి ద్వారా భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. టు జీఎం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రాజాజీతో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. సమావేశం ద్వారా గనుల భద్రత, కార్మిక సంక్షేమం, ప్రమాదరహిత ఉత్పత్తి లక్ష్యాల సాధనకు అవసరమైన సూచనలు లభిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

### కేంద్ర బిజెపి ప్రభుత్వం కనీసవేతనాల జీ.ఓ.ను

# సవరించి విడుదల చేయాలి

◆ సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్జీ వన్ లో వివిధ సెక్షన్ లలో పనిచేస్తున్న సివిల్, సివిక్ కాంట్రాక్టు కార్మికుల అడ్డాలపై సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈనెల 25వ తేదీ న ఎన్‌టిపిసి లో ఉన్న సెంట్రల్ లేబర్ ఆఫసు(ఏసి ఎల్)ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.కేంద్రంలో అధికారం లోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు కనీసవేతనాల జీ.ఓ.లు సవరించి విడుదల చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలి. కానీ కేంద్రం ఆవిధంగా చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందింది అన్నారు.వెంటనే కనీసవేతనాల జీ. ఓ. లు సవరించి కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. అదే విదంగా పిఎఫ్, బోనస్ లపై సీలింగ్ ఎత్తివేసి అందరికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. అదేవిదంగా కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిఐటియు గోదావరిఖని పట్టణ కార్యదర్శి మేదరి సారయ్య, నాయకులు ఉపేందర్, రాజు, రామానుజం, రాజేందర్ ,కేతమ్మ, కనకలక్ష్మి, స్వప్న, సునీత, కృష్ణవేణి, జ్యోతి, స్వరూప, శాంతి, వినోద, నాగమణి, వసంత, ప్రసాద్, శ్రీనివాస చారీ, చందు, రాజేశ్వరి, దీక్ష కుమారి, మమత విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# 12వ వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి

◆ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి..

◆ జూలై 1న భారీ ధర్నాలకు నాలుగు జాతీయ కార్మిక సంఘాల పిలుపు..




**గోదావరిఖని, జనంసాక్షి :** బొగ్గుగని కార్మికుల 12వ వేజ్ బోర్డు (ఎన్సిడబ్ల్యు ఏ-12)ను వెంటనే ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, సింగరేణి సంస్థతో పాటు బొగ్గుగని కార్మికుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ జూలై 1న దేశవ్యాప్తంగా బొగ్గుగని ప్రాంతాల్లో భారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నాలుగు జాతీయ కార్మిక సంఘాలు ప్రకటించాయి. గోదావరిఖని ప్రెస్ క్లబ్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీతారామయ్య (ఏఐటియుసి), బి.జనక్ ప్రసాద్ (ఐఎన్టియుసి), టి రాజారెడ్డి ( సిఐటియు), సారయ్య (హెచ్ఎంఎస్) మాట్లాడారు.ఈ మేరకు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్ నాయకులు సమావేశమై కార్యాచరణను ఖరారు చేశారు. జూలై 1న కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు భారీ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే గోదావరిఖని, శ్రీరాంపూర్, భూపాలపల్లి, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లోని రీజినల్ కార్యాలయాల ఎదుట కూడా ధర్నాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.11వ వేజ్ బోర్డు గడువు జూన్ 30తో ముగుస్తోందని, జూలై 1 నుంచి అమలులోకి రావాల్సిన 12వ వేజ్ బోర్డు కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలతో కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను బలహీనపరుస్తోందని ఆరోపించారు.లేబర్ కోడ్‌ల అమలు వల్ల కార్మిక సంఘాల హక్కులు, వేతన ఒప్పందాల ప్రక్రియ దెబ్బతింటుందని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహిస్తూ శాశ్వత ఉద్యోగాల సంఖ్యను తగ్గించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచే చర్యలను నిలిపివేయాలని కోరారు. సింగరేణి సంస్థ రక్షణ, కార్మికుల హక్కుల పరిరక్షణ, 12వ వేజ్ బోర్డు ఏర్పాటు, లేబర్ కోడ్‌ల రద్దు అనే మూడు ప్రధాన డిమాండ్లతో చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. జూలై 1న జరిగే ధర్నాలకు పెద్ద ఎత్తున కార్మికులు తరలివచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ డిమాండ్లతో జూలై 1న కొత్తగూడెం సహా అన్ని బొగ్గుగని ప్రాంతాల్లో భారీ ధర్నాలకు నాలుగు జాతీయ కార్మిక సంఘాల పిలుపునిచ్చాయని వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జాతీయ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ రూరల్ ఎస్సైని కలిసిన తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు

**బోధన్, జూన్ 23 ( జనంసాక్షి ) :** తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం బోధన్ రూరల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం రాజశేఖర్ ను తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మిసాలే నాగేష్ , డివిజన్ కార్యదర్శి నిఖిల్, పట్టణ కార్యదర్శి వీరేశ్, షాహిద్, తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శంగా నిలుస్తున్న చింతలపల్లి గ్రామ సర్పంచ్

◆ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వినూత్న నిర్ణయం

◆ఇంటిపన్ను తానే చెల్లిస్తానని ఆమె




**శంకరపట్నం, జూన్ 23 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు ప్రభుత్వ విద్యపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామ సర్పంచ్ చింతం లావణ్య వినూత్న నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి చదివించే విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటి పన్నును తన సొంత నిధులతో తానే చెల్లిస్తానని ప్రకటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, మెరుగైన మౌలిక వసతులు, డిజిటల్ బోధన వంటి అనేక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఆర్థిక భారం నుంచి విముక్తి పొందాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.తాను ప్రకటించిన హామీ అమలుకు సంబంధించిన పత్రాన్ని మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంతం లింగారెడ్డికి అందజేశారు. ఈ నిర్ణయం గ్రామంలో ప్రభుత్వ విద్యాభివృద్ధికి దోహదపడటమే కాకుండా ఇతర ప్రజాప్రతినిధులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రజాప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. సర్పంచ్ చింతం లావణ్య చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం గ్రామంలో ప్రభుత్వ విద్యకు కొత్త ఊపునిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు నిల్వల వ్యవహారంపై టీబీజీకేఎస్ సంచలన ఆరోపణలు..

◆కార్మికులకు సమాధానం చెప్పాలని యాజమాన్యం, కార్మిక సంఘాలకు డిమాండ్..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి సంస్థలో 40 లక్షల టన్నుల బొగ్గు నిల్వలపై నెలకొన్న వివాదం రోజురోజుకూ తీవ్ర రూపం దాల్చుతోంది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యానికి మద్దతుగా వ్యవహరిస్తున్న ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, సిఐటియు, బిఎంఎస్ కార్మిక సంఘాలు కార్మికులకు స్పష్టమైన సమాధానం చెప్పాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, కేంద్ర అధికార ప్రతినిధి పర్లపల్లి రవి డిమాండ్ చేశారు.టీబీజీకేఎస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, కేంద్ర అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి విడుదల చేసిన ప్రకటనలో, సింగరేణి యాజమాన్యం వెల్లడిస్తున్న అధికారిక గణాంకాలు మరియు క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితుల మధ్య తీవ్ర వ్యత్యాసం ఉందని ఆరోపించారు. సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు నిల్వలపై స్పష్టత లేకపోవడం సంస్థ భవిష్యత్తుపై అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.వారి ప్రకారం, ఈ బొగ్గు నిల్వల విలువ సుమారు రూ.1,600 కోట్లకు పైగా ఉంటుందని, అంత పెద్ద మొత్తంలో ఆస్తికి సంబంధించిన అంశంపై కార్మికవర్గం ఆందోళన చెందడం సహజమని అన్నారు. అలాంటి సమయంలో యాజమాన్యాన్ని ప్రశ్నించాల్సిన కొన్ని కార్మిక సంఘాలు, యాజమాన్యానికి మద్దతుగా వ్యవహరించడం బాధాకరమని విమర్శించారు.వాస్తవ బొగ్గు నిల్వలను పరిశీలించేందుకు బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లాలని ప్రయత్నించినప్పుడు యాజమాన్యం అడ్డుకోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొన్నారు. నిల్వలు నిజంగానే ఉన్నట్లయితే వాటిని ప్రత్యక్షంగా చూపించడంలో యాజమాన్యానికి ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని అభిప్రాయపడ్డారు. మరోవైపు, తాము లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా యాజమాన్యం, కొన్ని కార్మిక సంఘాలు వక్రీకరణలు చేస్తున్నాయని టీబీజీకేఎస్ ఆరోపించింది. అసలు బొగ్గు నిల్వలు ఎక్కడ ఉన్నాయో, లేకపోతే ఆ బొగ్గు ఏమైందో స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేసింది.గతంలో సత్యం కంప్యూటర్స్ వ్యవహారాన్ని ఉదాహరణగా ప్రస్తావించిన టీబీజీకేఎస్ నాయకులు, కాగితాలపై ఉన్న లెక్కలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేకపోతే సంస్థలు ఎలా సంక్షోభంలో పడతాయో దేశం చూసిందన్నారు. అలాంటి పరిస్థితి సింగరేణిలో తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తాము ఈ అంశాన్ని ముందుకు తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు.సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల ప్రయోజనాల కోసం టీబీజీకేఎస్ పోరాటం చేస్తుంటే, కొన్ని సంఘాలు మూకుమ్మడిగా తమపై విమర్శలు చేయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. నిజంగా యాజమాన్యం చెబుతున్న గణాంకాలే సరైనవైతే బొగ్గు నిల్వలను ప్రత్యక్షంగా చూపించాలని, లేకపోతే కార్మికవర్గానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంపై సింగరేణి యాజమాన్యం, సంబంధిత కార్మిక సంఘాలు స్పందించి పూర్తి వివరాలు వెల్లడించాలని కార్మికవర్గం ఎదురుచూస్తోందని టీబీజీకేఎస్ నాయకులు పేర్కొన్నారు.

# రాటుదేలిన మాయ కేటుగాళ్లు రైస్ మిల్లర్లు

- సుల్తానాబాదులోనే,ఏకంగా ఏడు కోట్ల ప్రభుత్వ సొమ్ము హామ్ ఫాట్
- ఇండస్ట్రీస్ పేరుతో మహా దోపిడీ
- రాష్ట్రవ్యాప్తంగా 158 కోట్ల స్కామును,చేదించిన సుల్తానాబాద్,పోలీసులు
- సుల్తానాబాద్ లో బయటపడుతున్న రైస్ మిల్లర్ల దోపిడీ
- చాకచక్యంగా కరీంనగర్ లో నిందితులను పట్టుకున్న సుల్తానాబాద్ పోలీసులు



**సుల్తానాబాద్,జూన్ 23(జనంసాక్షి) :** ఇండస్ట్రీల పేరుతో కోట్ల రూపాయలు దండుకుంటూ తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు రైస్ మిల్లు కేటుగాళ్లను సుల్తానాబాద్ పోలీసులు కష్టడిల్లోకి తీసుకున్నారు. మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయ ఆవరణలో డీసీపీ భూక్య రామ్ రెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కరీంనగర్ కట్టరాంపూర్ భగత్ నగర్ కు చెందిన సౌభాగ్య లక్ష్మి ఇండస్ట్రీస్ మేనేజర్ బండారి మారుతి మరొక పార్ట్నర్ సౌఖ్యం అంజయ్యలు కమలాపూర్ మండలం కన్నూరుగ్రామం హనుమకొండ జిల్లా నివాసిలు వీరిద్దరూ కలిసి తెలంగాణ రాష్ట్ర పౌరసరపరాల జిల్లా మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ తో సిఎంఆర్ ధాన్యం ఒప్పందాన్ని కుదుర్చుకొని, ప్రభుత్వానికి ఇవ్వాల్సిన 2023 సంవత్సరంలో ఇవ్వాల్సిన 3116.360 మెట్రిక్ టన్నులు,2024 లో 2119.125 మెట్రిక్,టన్నుల బియ్యం ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా, నిధుల దుర్వినియోగం,అక్రమ విక్రయాలకు పాల్పడ్డారని తెలిపారు. కేవలం 515.558 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి అందించి, మిగతా 1603.967 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యాన్ని డెలివరీ చేయకుండా ఎగనామం పెట్టాలని పేర్కొన్నారు. బ్యాంకుల వద్ద రైస్ మిల్లుల పేరుతో అప్పులు తీసుకోవడం సివిల్ సప్లై అధికారులకు తెలియకుండా ప్రభుత్వ ధాన్యాన్ని నిందితులు బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నారని. 2020, 25 సంవత్సరంలో హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ అధికారులతోపాటు పెద్దపెల్లి జిల్లా పౌరసరఫరాల అధికారులు నిలువల తనిఖీలలో,1088.014 వరి ధాన్యం తక్కువ ఉన్నట్లు విచారణలో అధికారులు గుర్తించారు. బాధితుడి అభ్యర్థన మేరకు తొంబై రోజుల తోపాటు మరో మూడు నెలల గడువు ఇచ్చిన, ఇద్దరు నిందితులు అధికారులను నమ్మించి ఏడు కోట్ల నష్టం ప్రభుత్వానికి కల్పించారని తెలిపారు. గతంలో బండారి మారుతి రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఇదే తరహాలో మోసాలకు పాల్పడ్డారని తెలిపారు. సీతారామ ఆగ్రో ఇండస్ట్రీస్, శ్రీరాములపల్లి, ప్రభుత్వానికి 69 కోట్ల మోసం చేశారని, మహాశక్తి ఇండస్ట్రీస్ కోరపల్లి కి 62 కోట్లు, సాయి మహాలక్ష్మి ఇండస్ట్రీస్ కాట్నపల్లికి 20 కోట్లు, మోసం చేశారని అన్ని కలిపి మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 158 కోట్ల ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టించి, సివిల్ సప్లై సంస్థను, ప్రభుత్వాన్ని మోసం చేసినట్లు నిర్ధారించారు. బండారి మారుతిపై గతంలో వివిధ పోలీస్ స్టేషన్లలో మర్డర్ కేసు అటెంప్ట్ మర్డర్ మోసాలు తదితర కేసులు నమోదయి ఉన్నాయని తెలిపారు. నిందితులు బండారి మారుతి, సౌఖ్యం అంజయ్య కోసం గాలింపు చర్యలు చేపట్టుతుండగా సోమవారం కరీంనగర్ కట్టరాంపూర్ జిమ్ములో ఇద్దరు నిందితుల్ని సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు ఆధ్వర్యంలోని ఎస్ఐలు చాక చక్యంగా పట్టుకొని సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు డిసిపి రామ్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఏసీబీ కృష్ణ, సీఐ రంజిత్ రావు, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు చంద్రకుమార్, మధుకర్, మల్లేష్,సనత్ రెడ్డి అదనపు ఎస్సై అశోక్ రెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చదువుకొన్న బడి రుణం తీర్చుకుంటా

### మాజీ సర్పంచ్ బీట్ల సరోజన

**మల్లాపూర్, జూన్23(జనంసాక్షి)** మేము చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకోవాలనే ఉదేశ్యంతో మండలంలోనివేంపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బిట్ల సరోజన వేంపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన 115 విద్యార్థులకు అవసరం అయినా 23వేల రుపాయలు విలువ కలిగిన మొత్తం నోట్ బుక్స్ మంగళవారం రోజు అందజేశారు. ఈ సందర్భంగా సరోజన మాట్లాడుతూ తాను చిన్న నాటి నుండి ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసినందున తాను పాఠశాలకు తన వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేందర్,ఉపాధ్యాయులు, ఏ ఏ పీ చైర్మన్ మానస,మాజీ సర్పంచ్ జలపతి రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు గంగాధర్, శేఖర్, రాజు యాదవ్,శ్రీనివాస్, శ్రీనివాస్ నాయక్, జహీందర్,పాల్గొన్నారు.

## క్రీడలతో ఆత్మస్థైర్యం పెంపు

### కమ్మర్పల్లి ఎస్సై సిహెచ్.సతీష్



**కమ్మర్పల్లి జూన్ 23(జనంసాక్షి)** క్రీడలతో ఆత్మస్థైర్యం పెరుగుతుందని విద్యార్థులకు కమ్మర్పల్లి ఎస్సై సిహెచ్.సతీష్ సూచించారు. మంగళవారం రోజున అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం లో భాగంగా నిజామాబాదు సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావం పై అవగాహన కల్పిస్తూ క్రీడల ప్రాముఖ్యతను సంక్లిప్తంగా విద్యార్థులకు తెలియజేశారు. క్రీడల ద్వారా శారీరక మానసిక ప్రశాంతతను పొందుతూ స్నేహ భావన కూడా ఏర్పడుతుందని విద్యార్థులందరూ తమకు నచ్చిన క్రీడల కోసం ప్రతి రోజు కొంత సమయం వెచ్చించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీ ,చిత్రలేఖనం, వాలీబాల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నాగభూషణం, ఉపాధ్యాయుల బృందం ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ కావటి సతీష్ పేర్కొన్నారు. మంగళవారం మంథని పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ను సతీష్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28 న హైదరాబాదులో జరిగే ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఉద్యమకారులంత పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఉద్యమకారుల గుర్తింపుకు కమిటీ ఏర్పరచినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సువర్ణ సులోచన లు మాట్లాడుతూ ఉద్యమకారులకు సత్వర న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు తోకల మల్లేష్, మిరాల రామ్ రెడ్డి, ముస్కే ఈశ్వరమ్మ, సాధుల శ్రీను, చిదురాల మధుకర్ రెడ్డి, ఎస్.కె ముబీన్, కోరవేణ కుమార్, ఏటా రవి, రామడుగు మారుతి, కాసిపేట మల్లేష్, ముత్తినేని నరేష్, దాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**సిరిసిల్ల టౌన్ జూన్ 23 (జనంసాక్షి)** సిరిసిల్లలోని ఎం,పీ,పీ వెంకంపేట పాఠశాలలో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 127 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. గత ఆరు సంవత్సరాలుగా వెంకంపేట పాఠశాలకు చెందిన విద్యార్థులకు తమ వంతు సహాయంగా నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు, కార్యదర్శి కోమాకుల ఆంజనేయులు, శ్రీపతి కాశిరామ్ లు మాట్లాడుతూ నోట్ బుక్స్ చక్కగా సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకోవాల్సిందిగా కోరుతున్నామని తెలియజేశారు. వీరికి వెంకంపేట పాఠశాల ఉపాధ్యాయుల బృందం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సిరిసిల్ల ఫౌండేషన్ అధ్యక్షులు కోమాకుల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శ్రీపతి కాశీరాం, ఫౌండేషన్ సభ్యులు పొన్నం నవీన్, గుండెల్లి గోపి, హెచ్,ఎం దామోదర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ రూరల్ పోలీసుల చాకచక్యంతో చోరీ కేసు ఛేదనం

## నిందితుడు అరెస్ట్, నగదు స్వాధీనం



**కరీంనగర్ రూరల్, జూన్ 23 ( జనం సాక్షి)** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి చోరీకి గురైన నగదు మరియు వస్తువులను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బాధితుడు బొంత కుమార్ తన భార్యతో కలిసి కూలీ పనులకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఉన్న స్టీల్ గల్లాపెట్టెలో భద్రపరిచిన నగదును బంకల ప్రభుకుమార్ (22) అనే యువకుడు చోరీ చేసినట్లు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా సేకరించిన సమాచారం ఆధారంగా నిందితుడు తేజలగూడ గ్రామ సమీపంలోని రైల్వే గేట్ వద్ద సంచరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా నిందితుడు చోరీ చేసిన విషయాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడి వద్ద నుంచి రూ.4,000 నగదు, చోరీకి ఉపయోగించిన స్టీల్ గల్లాపెట్టెను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ స్వాధీనం ప్రక్రియను పంచుల సమక్షంలో నిర్వహించి పంచనామా నమోదు చేశారు. అనంతరం నిందితుడిని పోలీస్ స్టేషన్కు తరలించి అవసరమైన న్యాయపరమైన ప్రక్రియలు పూర్తి చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, నేరాల నియంత్రణకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలపై ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతో నేరాల నివారణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయ మహోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వాన పత్రిక అందజేత

## మల్కాజిగిరి ఎంపీ ఈటెలకు, శాసనమండలి చైర్మన్ బండ ప్రకాష్ కు ఆహ్వానం..

**చిగురుమామిడి జూన్ 23(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో జరిగే పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా నిర్వహించనున్న వారం రోజుల మహోత్సవాలకు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూనచ్చుల మహేందర్,తెలంగాణ ముదిరాజ్ మహాసభ చిగురుమామిడి మండల అధ్యక్షులు పెసరి రాజేశం ఆధ్వర్యంలో చిగురుమామిడి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు పలువురు ప్రముఖులను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్, డిప్యూటీ శాసనమండలి చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ కు,మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు-కవిత లకు ఆహ్వాన పత్రికలు అందజేసినట్లు చెప్పారు. జూన్27 నుండి జూలై 2వరకు జరిగే ఈ మహోత్సవాల్లో ప్రత్యేక పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలు ,భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ముదిరాజ్ సంఘ నాయకులు, గ్రామ పెద్దలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్, కుల సంఘం పెద్దమనిషి చెరుకు చిన్నసమ్మయ్య,సంఘం పెద్ద మనుషులు మాజీఅధ్యక్షుడు పొన్నం వెంకట్రాజయ్య,డైరెక్టర్లు జెట్టి సమ్మయ్య,సభ్యులు పొన్నం మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.







# రైతు ప్రయోజనాలను కాపాడడమే ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి

**నవీపేట్ జూన్ 23 జనంసాక్షి**

రైతాంగ ప్రయోజనాలను కాపాడడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. నవీపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. రైతులకు అందిస్తున్న వివిధ పంటలకు సంబంధించిన వంగడాలను, ఎరువులు, క్రిమిసంహారక మందుల నాణ్యతను పరిశీలించారు. నకిలీ, నాసిరకం విత్తనాల పంపిణీ జరగకుండా, ఎక్కడ కూడా రైతులు నష్టపోకుండా చూడాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాలను విక్రయించే డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. రైతులకు సమర్ధవంతంగా సేవలు అందించేందుకు వీలుగా రైతు వేదికలలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు మేళా కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ లో పంటల సాగుకు సరిపడా యూరియా, ఇతర ఎరువుల నిలువలు అందుబాటులో ఉన్నాయని రైతులకు భరోసా కల్పించారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా పంపిణీ సజావుగా జరుగుతోందని, ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని అన్నారు. తెలంగాణాలో సమర్ధవంతంగా అమలు అవుతున్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పద్ధతిని దేశ వ్యాప్తంగా ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని సూచించారు. రైతులు ఎలాంటి అపోహలకు గురి కాకూడదని అన్నారు. మోతాదుకు మించి ఎరువులు వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని, నానో యూరియా వినియోగంపై కూడా రైతులు దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వీరి వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, వ్యవసాయ అధికారి నవీన్ తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ సూచించిన సన్న రకాల వరి సాగు చేసి ప్రోత్సాహకాలను పొందాలి

**మల్యాల జూన్ 23 (జనంసాక్షి)**

మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మనాల మరియు తాటిపెల్లి గ్రామాలలోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా మంగళవారం ప్రత్యేక విత్తన మేళా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం బోనస్ అందిస్తున్న సన్న రకాల వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయని వాటిని సాగు చేసి ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందాలని కోరారు. కార్యక్రమంలో ఎంఏఓ కె.చంద్ర దీపక్,సర్పంచ్ లత,పాపారావు,ఏవో వరుణ్,లేఖ,కే.శ్రీనివాస్, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

# జాన్కంపేట్ లో పల్లె దవాఖానను ప్రారంభించిన బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

**ఎడపల్లి, జూన్ 23 ( జనంసాక్షి ) :**



ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో మంగళవారం 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానను బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో వైద్యంకు పెద్ద పీట వేసి, ప్రతి ఒక్కరికి వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కోట్లాది రూపాయలతో నూతన ఆసుపత్రి భవనాలను నిర్మించడంతో పాటు అందులో వైద్యుల కొరతను తీర్చి ప్రజలకు ఉచితంగా మందులను సైతం సరఫరా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అయితే పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కోరారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మార్పులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. అలాగే అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కాసేపు గడిపి సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జానకంపేట్ గ్రామ సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్, ఉప సర్పంచ్ నీలం కృష్ణ, తహసీల్దార్ దత్తాద్రి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్ల రామ్మోహన్, జానకంపేట కాంగ్రెస్ నాయకులు తాళ్ల విజయకుమార్ గౌడ్, చేపూరు కిషోర్, తాహెర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలాదారును కలిసిన ఉమామహేశ్వర స్వామి ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు

**ఎడపల్లి, జూన్ 23 ( జనంసాక్షి ) :**

ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు మంగళవారం బోధన ఎంఎల్ఏ ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆలయ కమిటీ పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడంతో పాటు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరిగె సాయిలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్

- రెవిన్యూ అధికారిగా దేవసాని గణపతి రెడ్డి సేవలు మరువలేనివి..
- బత్తిని సత్తయ్య గౌడ్ మృతి పార్టీకి తీరని లోటు..

**చిగురుమామిడి జూన్ 23(జనంసాక్షి):** మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ తహసిల్దార్ దేవసాని గణపతి రెడ్డి,సుందరగిరి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని సత్తి గౌడ్,సుందరగిరి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పత్తేం వీరస్వామి భార్య పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాలను హుస్నాబాద్ నియోజకవర్గ మాజీఎమ్మెల్యే వోడితేల సతీష్ కుమార్ వారి కుటుంబాలను పరామర్శించి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రిటైర్డ్ తహసిల్దార్ గణపతి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుమారులైన దేవసాని శ్రీనివాస్ రెడ్డి,ఫస్ట్ క్లాస్ సివిల్ కాంట్రాక్టర్ దేవసాని కిరణ్ కుమార్ రెడ్డిని వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కమలాపూర్,భీమదేవరపల్లి, మానకొండూర్,తిమ్మాపూర్ లోని ఎల్ఎండిలో తాహాసిల్దార్ గా పనిచేసి 36సంవత్సరాల పాటు ప్రజలకు తనదైన శైలిలో సేవలందించి,మంచి గుర్తింపు తెచ్చుకున్నారని,గణపతి రెడ్డి మృతి బాధాకరమని చెప్పారు. సుందరగిరిలో బత్తిని సత్తయ్య గౌడ్ మృతి బాధాకరమని,తెలంగాణ ఉద్యమంలో,రైతుల కోసం ఉద్యమించారని గుర్తించారు. ఆధర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని సత్తయ్య కుమారుడు బత్తిని రవీందర్ గౌడ్ కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,సర్పంచ్ జంగ శిరీష రెడ్డి,ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమడ్ల సత్యనారాయణ,గ్రామ శాఖల అధ్యక్షుడు కొమ్ము కొమురయ్య,ఎస్కే సిరాజ్ పాష, ఎండి సర్వర్ పాషా,కూతురు శరభందన్ రెడ్డి,తాళ్లపల్లి సంపత్ గౌడ్,మక్బుల్ పాషా,కాశవేని నరసయ్య,గందే సంపత్,దోనపాటి కృష్ణారెడ్డి,గందే ప్రశాంత్,పోతరవేణి రాజయ్య యాదవ్,దామ శ్రీనివాస్,పొతరేణి ఆగయ్య,సంధి శ్రీనివాస్ రెడ్డి,రవి,కక్కెర్ల లక్ష్మి,బద్దం మల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జమ్మికుంటలో రాస్తారోకో

**◆కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయాలి.. ◆సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి..**




**జమ్మికుంట, జూన్ 23 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగానికి ఎన్నికలకు ముందు అనేక హామీలు, వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 30 నెలలు పూర్తవుతున్న నేటికీ ఒక్క హామీ కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఆరోపించారు. మంగళవారం రోజున సిపిఎం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అనేక డిక్లరేషన్లు ప్రకటించి వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు.రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరానికి 15000వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత 12000 మాత్రమే ఇస్తామని అది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు దఫాలుగా రైతులకు రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారని, గత రబీ సీజన్ పెట్టుబడి సాయం రైతు భరోసా నిధులు నేటికీ పూర్తిస్థాయిలో రైతుల అకౌంట్లో వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఏప్రిల్ నెలలో ఎకరానికి 6000, రెండు ఎకరాల వరకు రైతుల అకౌంట్ల లో వేసి చేతులు దులుపుకున్నారన్నారు. మే మాసంలో పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రకటించి ఆచరణలో విఫలమయ్యార న్నారు. కౌలు భరోసా, కూలి భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. టిఆర్ఎస్ హాయం లో రెండు పంటలకు కాదు మూడు పంటలకు పెట్టుబడి సాయం ఇవ్వాలని డిమాండ్ చేసిన ముఖ్యమంత్రి నేడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రబీ సీజన్ పెట్టుబడి సాయం పూర్తిస్థాయిలో రైతుల అకౌంట్లో జమ చేయాలని,ఖరీఫ్ సీజన్ కు గాను ఒకే దఫా పెట్టుబడి సాయం రైతుల అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సేకరించిన మొక్కజొన్న డబ్బులను ఎందుకు రైతుల అకౌంట్లో జమ చేయడం లేదని ప్రశ్నించారు. కౌలు భరోసా కూలి భరోసా నిధులు వెంటనే అకౌంట్లో జమ చేయాలన్నారు. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు, సన్న వడ్ల బోనస్ డబ్బులు రైతుల అకౌంట్లో ఎప్పుడు జమ చేస్తారని ప్రశ్నించారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులోకి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. యూరియా యాప్ ను రద్దుచేసి రైతాంగానికి సరిపడా యూరియా నిల్వలు ఉంచాలని డిమాండ్ చేశారు.రైతుల పొట్ట గొట్టే రైతు డిస్కమును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలన్నారు.రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై దశలవారీగా ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రైతులకు కార్మికులకు యువజనులకు విద్యార్థులకు మహిళలకు అనేక వర్గాల ప్రజలకు ఎన్నికలకు ముందు 400కు పైగా హామీలు, డిక్లరేషన్లు ఇచ్చి అధికారంలోకి వచ్చి 30 నెలలు పూర్తయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం అన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నీటి మీది రాతలుగా భావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేసేంతవరకు ఎక్కడికక్కడ నిలదీస్తామన్నారు.రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి ఎన్నికల హామీలు అమలు అయ్యేంతవరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్ ,నాయకులు చెల్పూరి రాము, గుండేటి వాసుదేవ్, పిల్లి రవి, వడ్లూరి కిషోర్, దండిగారి సతీష్, కన్నం సదానందం, రావుల ఓదెలు, దాసరి మొగిలి, సురేష్, రాచపల్లి ఐలయ్య, కట్ట స్వామి, ఎల్లయ్య, సంతోష్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి ఇంట్లో

# ఏసీబీ సోదాలు


**ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని సమాచారంతో**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 23 జనంసాక్షి:** నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి నివాసం ఉంటున్న ప్రగతి నగర్ ఇంట్లో అలాగే హైదరాబాద్ స్వగ్రామం నల్గొండలో మంగళవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని, భారీగా విలువైన ఆస్తి పత్రాలు లభించాయని తెలిపారు. గతంలో మల్లారెడ్డి ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ సహాయంతో అక్రమంగా ఆస్తులు కూడబెట్టాడని సదరు కానిస్టేబుల్ రిటైర్డ్ అవడంతో కానిస్టేబుల్ ని విచారిస్తే పూర్తి వివరాలు లభిస్తాయి అని ఎక్సైజ్ శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఒకవైపు అవినీతిని నిరోధిస్తూనే నీతి మాలిన అధికారులను శిక్షిస్తున్నప్పటికీ ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా యదేచ్ఛగా లంచాలకు కక్కుర్తి పడి ఆదాయానికి మించి ఆస్తులు కూడా బెట్టడం నిజంగా సిగ్గుచేటని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి స్థాయిలో ఆధారాలు, ఆస్తుల లెక్కలను తగిన వివరాలను అందజేస్తామని ఏసిబి అధికారులు తెలిపారు.

## గుర్తు తెలియని దుండగులు బోరు మోటర్ల, బావి కేబుల్ దొంగలించిన దుండగులు..

### కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ శ్రీకాంత్..

**గంభీరావుపేట జూన్ 23(జనంసాక్షి);** నారు పోసి నీరు పెట్టి సాగు చేసుకునే క్రమంలో అర్ధరాత్రి వేళలో గుర్తుతెలియని దుండగులు ఏకకాలంలో 11 బోరు క కేబుళ్లు దొంగలించిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సింగసముద్రం పెద్ద కాలువ ఆయకట్టు కింద ఉన్నటువంటి రైతుల పంట పొలాల్లో బోర్ కేబుల్ దొంగతనం జరగగా, ఆ ప్రాంత రైతులు స్థానిక ఎస్సై శ్రీకాంత్ కు సమాచారం అందించారు. వెంటనే పోలీస్ సిబ్బందితో ఎస్సై శ్రీకాంత్ వెళ్లి పంట పొలాల్లో బోర్ కేబుల్ స్థల పరిశీలన చేసి రైతులకు దొంగలను పట్టుకుంటామని హామీ ఇచ్చారు. అదే ప్రాంతంలో దొంగలించిన కేబుల్ వైర్ ను దొంగలు అంటిపెట్టుకొని వెళ్లిన ఆనవాళ్లు ఉన్నాయి. ఆ ప్రాంత 11 మంది రైతులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా పంట పొలాల్లో ఇంతవరకు బోరు కేబులు ఎత్తుకు వెళ్ళిన సంఘటన జరగలేదని ఇప్పుడే ఇలాంటి ఘటన జరిగిందని నారు పోసి నీరు పెట్టే క్రమంలో కేబుల్ దొంగలించడంతో తీవ్రంగా నష్టపోయామని అన్నారు వెంటనే అధికారులు విచారణ చేపట్టి కేబుల్ దొంగలించిన దుండగులను పట్టుకొని న్యాయం చేయాలని. నష్టపరిహారం చెల్లించే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కూర సురేష్. రైతులుగంట అశోక్,, పల్లె శ్రీనివాస్, వేషాల రామచంద్రం, నారా నీ దేవయ్య, గంట రాజు, దేవ దేవయ్య, కోట భూమయ్య, పట్నం ఎల్లయ్య, దుంపలపల్లి రాజు, మెల్ల సాయిలు ఉన్నారు.







## ఆర్థిక సహాయం చేయండి మా అమ్మ ప్రాణాలు కాపాడండి చిన్నారుల ఆవేదన





**ముస్తాబాద్ జూన్ 23 (జనం సాక్షి )** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన సాకలి సంగీత ఆమెకు ఇద్దరు కూతుర్లు హిరణ్య 10 సంవత్సరాలు షణ్ముఖి 07 వయసు ఉన్నారు. సంగీత ఇప్పుడు నిండు గర్భిణి అయితే ఆమె హాస్పిటల్ కి వెళ్లి పరీక్షలు చేయించుకోగా కడుపులో ఉన్న పాప చనిపోయి ఆమె శరీరం మొత్తం ఇన్ఫెక్షన్ కు గురి కావడం జరిగిందని వైద్యులు తెలపడంతో మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట్, హైదరాబాద్ లోని పలు ప్రైవేట్ హాస్పిటల్లో తీసుకెళ్లగా తల్లి పరిస్థితి విషమంగా ఉందని హాస్పిటల్ యజమాన్యం అడ్వాన్స్ గా ఐదు లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తే సర్జరీ చేస్తామని డాక్టర్లు చెప్పడంతో నిరుపేద కుటుంబం చేతిలో డబ్బులు లేకపోవడంతో దాతల సహాయం కొరకు అభ్యర్థి స్తున్నారు తల్లి సంగీత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న చిన్నారులు దిక్కు తోసని స్థితిలో బిక్కు బి క్కు మంటూ ఏడుస్తూ ఆర్థిక సహాయం చేయండి మా అమ్మ ప్రాణాలు కాపాడండి అంటూ చిన్నారులు చేతులెత్తి వేడుకున్నారు మానవ దృక్పథంతో నిండు ప్రాణం కాపాడడానికి తోసిన ఆర్థిక సహాయం చేద్దాం చిన్నారుల తల్లిని కాపాడుదాం ఆర్థిక సహాయం అందించాల్సిన ఫోన్ పే నెంబర్ 9959073961, చాకలి మహేష్, దినసరి కూరి చాకలి సంగీత ఆరోగ్యంగా ఉండాలని వేడుకున్నాం

# ఓడేడు గ్రామ సమస్యలను పరిష్కరించండి

◆ జిల్లా కలెక్టర్ను కోరిన సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి



**ముత్తారం, జూన్ 23 (జనంసాక్షి):** ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ పోతు పెద్ది కవిత కిషన్ రెడ్డి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు విన్నవించారు. మంగళవారం గ్రామానికి వచ్చిన కలెక్టర్ ను కలిసి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 402లో ఉన్న 62 ఎకరాల భూమిని స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ కాలంలో సీలింగ్ భూమిగా ప్రకటించారని తెలిపారు. అయితే గత 15 ఏళ్లుగా కొందరు వ్యక్తులు అక్రమ పట్టాలు సృష్టించుకుని ఆ భూమిని సాగు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చె సినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గ్రామంలోని నాయకపు వర్గానికి చెందిన సుమారు 40 గిరిజన కుటుంబాలు ఇప్పటికీ భూమిలేక, ప్రభుత్వ పరంగా ఎటువంటి ఆర్థిక సహాయం పొందకుండా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. సర్వే నెంబర్ 402లోని భూమిని అర్హులైన గిరిజన కుటుంబాలకు కె టాయించి వ్యవసాయం ద్వారా జీవనోపాధి పొందే అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ను కోరారు. అలాగే మాల్ పటేల్ నుండి మానేరు వరకు, కాల్వపెల్లి పెద్దమ్మ తల్లి గుడి వరకు ఉన్న నక్ష బాటను కొందరు రైతులు ఆక్రమించడంతో ఇతర రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు మరియు ఇతర వ్యవసాయ వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోందన్నారు. ఈ విషయమై తహసీల్దార్,ఆర్డీఓకి వినతిపత్రాలు అందజేసినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదన్నారు. నక్ష బాటను పునరుద్ధరించి రైతులకు రాకపోకల సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామంలోని వెంకటేశ్వరపల్లె ఆవాసంలో నూతనంగా నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్డు ఇండ్ల స్థాయికంటే ఎత్తుగా ఉండటంతో వర్షపు నీరు ఇండ్లలోకి చేరే ప్రమాదం ఉందని, ఇండియన్ ఆయిల్ పంపు నుండి రోడ్డు ఇరువైపులా సీసీ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి వర్షపు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.



## ఒక్క ఓటు నష్టపోకుండా.. ఎస్ఐఆర్ ను పకడ్బందీగా నిర్వహించాలి

**బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

**బోధన్, జూన్ 23 ( జనంసాక్షి ) :** అర్హులైన వారి ఒక్క ఓటు నష్టపోకుండా ఎస్ఐఆర్ ను పగడ్బందీగా నిర్వహించాలని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం బోధన్ పట్టణంలో బిఎల్ఓ, బిఎల్ఎలతో బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన వారి ఓటర్లను ఎట్టి పరిస్థితుల్లో తొలగించకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముందుగా ప్రజలకు ఎస్ఐఆర్ పై ప్రత్యేక అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తద్వారా ఇంటికి వెళ్లే బిఎల్వోలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండే అవకాశం ఉందన్నారు. ఎస్ఐఆర్ ద్వారా కేవలం నిజమైన ఓటర్లు ఉండే అవకాశం ఉందని అందువల్ల ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. సర్వే న పురస్కరించుకొని ఇంటికి వెళ్లే అధికారులు వారికి సంపూర్ణంగా వివరించి ఎస్ఐఆర్ ను నమోదు చేయాలని భోదన ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో విజయ కుమారి, మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, టీపిసిసి డెలిగేట్ గంగా శంకర్, బోధన్ పట్టణ పార్టీ అధ్యక్షులు అంకు దాము, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, మందర్న రవి, పులి శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ గౌడ్, బిఎల్వోలు, బిఎల్ఏలు పాల్గొన్నారు.






## ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కలిసిన శ్రీ ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్

**ఎడపల్లి, జూన్ 23 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం కుర్నపల్లి గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం నూతన కమిటీ చైర్మన్ కొప్పుల చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సంజయ్ లో మంగళవారం ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు త్వరలో చేపట్టే కమిటీ ప్రమాణ స్వీకారంకు హాజరుకావాలని ఆయనను కోరారు.

## కారు డ్రైవరా? ఆలయ ఉద్యోగా?

**నిబంధనలకు విరుద్ధంగా ఈవో డ్రైవర్ ఆలయంలో విధులు**

**మల్యాల జూన్ 23 (జనం సాక్షి)** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థాన ఈవో అంజనారెడ్డి పర్సనల్ కారు డ్రైవర్ ఆలయ వెనుక మార్గంలో టికెట్ కౌంటర్ వద్ద విధులు నిర్వహిస్తుండగా గమనించి ప్రశ్నించగా ఈవో చెప్తేనే తాను ఈ పని చేస్తున్నట్లు గతంలో కూడా ఇలా చేశానని తెలపడంతో చర్చనీయాంశంగా మారింది.ఆలయ ఉద్యోగి కాని వ్యక్తికి నగదు లావాదేవీల బాధ్యతలు ఎలా నిర్వహిస్తాడు,ఆలయ సిబ్బంది ఏమయ్యారు,వెంటనే ఉన్నతాధికారులు విచారణ జరిపి,నిజానిజాలు వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.





## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న హైకోర్టు జస్టిస్

**మల్యాల జూన్ 23 (జనంసాక్షి)** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామిని మంగళవారం హైకోర్టు జస్టిస్ పుల్లా కార్తీక్ దర్శించుకున్నారు.ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం అధికారులు అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.ఈవో అంజన రెడ్డి శాలువాతో సత్కరించారు. ఆలయ ఈవో అంజన రెడ్డి,ఎస్సై సందీప్,ఆలయ అర్చకులు అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేసిన ఎన్ఆర్ఐ బూస విరిక



**బోధన్, జూన్ 23 ( జనంసాక్షి ) :** ఫౌండేషన్ విద్యాయ వ్యవస్థాపకురాలు ఎన్ఆర్ఐ బూస విరిక ఆధ్వర్యంలో మంగళవారం బోధన్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేశారు. బూస గంగారం కుమార్తె సునీత, ఆమె కూతురు అయిన బూస విరిక శక్కర్ నగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు పుస్తకాలను బ్యాగులను అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ అధ్యక్షులు గణేష్ జీ, కమిటీ మెంబర్లు మహేష్ జీ, నరేష్ జీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న మాతాజీ తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన విద్యార్థినులకు సహాయ సహకారాలు అందిస్తానని విరిక తెలియచేశారు.

## అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

**- ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష డకార్యదర్శిలు ఆర్నకొండ సాయి ఆజాద్,రేణుకుంట్ల ప్రీతం**

**సుల్తానాబాద్,జూన్ 23(జనంసాక్షి) :** పట్టణంలోని నియమ నిబంధనలు పాటించని శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఆర్నకొండ సాయి ఆజాద్,రేణుకుంట్ల ప్రీతం లు మాట్లాడుతూ రంగు రంగుల కరపత్రాలతో, హంగు ఆర్భాటాలతో,ఆకర్షించే విధంగా, లేనివి ఉన్నట్టుగా చూపిస్తూ ,మా పాఠశాలలో చేరితే ఫీజులో రాయితీ కల్పిస్తామని, మాయ మాటలు చెప్పి,చేరిన తర్వాత మొత్తం ఫీజు కట్టాలంటూ విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తూ,మోసం చేస్తున్నారని వారు అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలకు ప్రభుత్వం నుండి పై తరగతులకు అనుమతులు ఉన్నాయా! లేవా! అని తెలుసుకొని చేర్పించాలని సూచించారు.ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని అనుమతులు లేకున్నా ఇష్టానుసారంగా నడుపుతున్న పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అధిక ఫీజులను వసూలు చేస్తున్న, అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆరే జస్వంత్,తాడిగొప్పుల అనూప్ సాయి,ఆర్నకొండ ఆదిత్య, చాట్ల జస్వంత్,కనకం వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న 7 వరి రకాలను సాగు చేసి బోనస్ పొందాలి

## యూరియా కొరతపై ఆందోళన అవసరం లేదు : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 23 (జనంసాక్షి)**
మాచారెడ్డి మండలంలోని ఎల్లంపేట రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్వంచ మండలం ఎలుపు గొండ లో యూరియా కేంద్రం పరిశీలన,రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన విత్తన మేళాను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న బీపీటీ-5204, డబ్ల్యూజీఎల్-44, ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), కేఎన్ఎం-1638, కేఎన్ఎం-7715, హెచ్ఎంటీ, జై శ్రీరామ్ వరి రకాలను సాగు చేసి ప్రభుత్వ బోనస్‌ను పొందాలని సూచించారు.యూరియా పంపిణీపై మాట్లాడుతూ, రైతులు యూరియాను ప్రత్యేక యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని తెలిపారు. యాప్‌లో బుక్ చేసిన అనంతరం రెండు రోజుల వరకు ఎరువుల బస్తాలను పొందే అవకాశం ఉంటుందని, రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన సమయంలో బుకింగ్ చేసుకోవాలని సూచించారు.రైతులు ఆదాయ వనరులను పెంచుకునేందుకు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు మట్టిలో తగిన తేమ (పదును) ఏర్పడిన తర్వాతే విత్తనాలు వేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. తొందరపడి విత్తనాలు చల్లకుండా, పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు మరియు స్వల్పకాలిక పంట రకాలను ఎంపిక చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్, అదనపు జిల్లా వ్యవసాయ అధికారి (ఏడీఏ) అపర్ణ పాల్గొన్నారు.తహసీల్దార్ సరళాభాయి, ఎంపీడీవో గోపిబాబు, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి రవి, ఎల్లంపేట గ్రామ సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.






## భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**ధర్మపురి జగిత్యాల జిల్లా జూన్ 23 (జనంసాక్షి):** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగా ధర్మపురి బిజెపి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.నిజమైన దేశభక్తుడు నిర్భయ నాయకుడు ఒకే దేశం కోసం అమరుడైన మహానుభావుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 23 జూన్ 1953న 51 సంవత్సరాల వయస్సులో జమ్మూ కాశ్మీర్లోని శ్రీనగర్ పోలీసుల అదుపులో ఉండగా అనుమానస్పత పరిస్థితుల్లో మరణించారు ఆయన జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర ప్రత్యేక హోదా ఆర్టికల్ 370 కి వ్యతిరేకంగా నిరాసనగ అక్కడి అనుమతి పత్రం పర్మిట్ లేకుండా ప్రవేశించినందుకు విచారణ లేకుండానే జైల్లో నిర్భంధించారు రెండు ప్రధానులు రెండు జెండాలు ఉండలేవని ఒకే దేశం ఒకే చట్టం కోసం పోరాడి అమరుడైన మహానుభావులు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్. మండల అధ్యక్షులు కమలాపూర్ సర్పంచ్ కుమ్మరి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా కార్యక్రమం కో- కన్వీనర్ పూదరి పవన్, పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శిలు తిరుమందాస్ సత్యనారాయణ, సంఘీ మాధవ్, బీజేవైఎం నాయకులు మండలోజీ సూరజ్, కోశాధికారి సంఘీ రాజేష్, సోమిశెట్టి శివ సాయి, మామిడిపల్లి రంజిత్, అప్పం శ్రీనివాస్, సంద వేణి సతీష్, సంగా వెంకటగిరి, మల్కన్నా, రాగుల కాంతన్న, సోషల్ మీడియా ఇన్చార్జి కా శెట్టి హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక యువత మాదక ద్రవ్యాలకు దూరం ఉండాలి

### జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్, ఎస్ఐ ఆవుల తిరుపతి

**వీణవంక జూన్ 23(జనం సాక్షి)**
వీణవంక యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్ అన్నారు.వీణవంక మండల కేంద్రంలో మంగళవారం మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమాలలో భాగంగా పోలీసులు, వీణవంక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్,ఎస్ఐ ఆవుల తిరుపతి లు మాట్లాడుతూ యువత ఉజ్వలమైన భవిష్యత్ కు బాట వేసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ యువత చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలకు అంధకారం చేసుకుంటున్నారని, సెల్ఫోన్,టీవీ,మాదక ద్రవ్యాలకు, దూరంగా ఉంటూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు.క్రికెట్ మ్యాచ్ లో పాల్గొన్న ప్రెస్ రిపోర్టర్లు,గ్రామ యువతను ఈ సందర్భంగా అభినందించారు.అనంతరం క్రికెట్ మ్యాచ్ లో గెలుపొందిన విన్నర్,రన్నర్ టీంలకు ట్రోఫీలు అందజేసి, మండలంలోని ఆయా గ్రామాల యువకులకు షటిల్ బ్యాట్లు,క్రికెట్ బ్యాట్లు,వాలీబాల్ కిట్లు అందజేశారు. గెలుపొందిన జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, తోపాటు ప్రెస్ రిపోర్టర్లు,పోలీస్ సిబ్బంది,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు సహకరించాలి

◆అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరం..
◆సర్ కార్యక్రమంలో కరీంనగర్ ఆదర్శంగా నిలవాలి..
◆జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..



**కరీంనగర్ బ్యూరో, జూన్ 23 (జనంసాక్షి) :**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, పకడ్బందీగా, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు. సర్ కార్యక్రమం అమలులో కరీంనగర్ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆమె అన్నారు. మంగళవారం రాత్రి రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సందర్శన చేపట్టి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించి అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. జూలై 24న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాల పరిష్కారం చేపట్టి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు. బీఎల్‌వోలు ఇంటింటి సర్వే సందర్భంగా ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, ఫారం అందని వారు లేదా పొరపాటున జాబితాలో చేరని అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. బీఎల్‌వోలు, బీఎల్ఏ సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని తెలిపారు. బిఎల్ వోలు, బి ఎల్ ఏ లకు పూర్తిస్థాయిలో సర్ కార్యక్రమం పై అవగాహన పెంపొందిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎలాంటి అపోహలకు తావులేదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు జాబితా నుంచి మినహాయించ బడకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ వాలంటీర్ల సహకారాన్ని వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పుల కోసం ఫారం - 8, కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం - 6 వినియోగించాలని సూచించారు. సర్ కార్యక్రమం పై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సర్ కార్యక్రమం పై మాస్టర్ ట్రైనర్ సంపత్ పూర్తిస్థాయిలో రాజకీయ పార్టీల నేతలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ స్వామి, ఆర్డీవోలు షర్మిల, జలకుమారి, కాంగ్రెస్ నేత సిరాజ్ హుస్సేన్, బీఆర్ఎస్ నేత సత్తినేని శ్రీనివాస్, బిజెపి నేత నాంపల్లి శ్రీనివాస్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సిపిఎం కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి, టిడిపి నేత ఎర్రవెల్లి రవీందర్, బీఎస్పీ నేత సిరిసిల్ల అంజయ్య తోపాటు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతా నుంచి రూ.94,999 మాయం..

### పోలీసులకు ఫిర్యాదు




**కరీంనగర్ టౌన్, జూన్ 23 ( జనంసాక్షి)**
కరీంనగర్‌లోని వావిలాలపల్లికి చెందిన గ్రానైట్ మేనేజర్ ఎం. తిరుపతి తన ఎస్బీఐ బ్యాంకు ఖాతా నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.94,999 డ్రా చేశారని ఆరోపిస్తూ ఎఎఎ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు ప్రకారం, జూన్ 16న ఖాతా నుంచి డబ్బు డెబిట్ అయినట్లు గుర్తించిన తిరుపతి, మరుసటి రోజు ట్రాన్సాక్షన్ వివరాలు పరిశీలించగా రూ.82,999, రూ.12,000 చొప్పున మొత్తం రూ.94,999 మాయం అయినట్లు తెలుసుకున్నారు. వెంటనే పోలీసులను ఆశ్రయించగా, ఆయన మొబైల్‌ను పరిశీలించిన పోలీసులు ఏపీకే ఫైల్ ద్వారా సైబర్ మోసం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం.తనకు జరిగిన ఆర్థిక మోసంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితుడు ఫిర్యాదులో కోరారు. కేసు నమోదు చేసిన ఎఎఎ టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.